వాయిస్ టుడే
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 12
ఆదివారం, 27 అక్టోబర్, 2024
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## 'కాఫర్ డ్యామ్' నిర్లక్ష్యం పాక్షికంగా నిజమే!

**హైదరాబాద్:** మేడిగడ్డ బరాజ్ నిర్మాణం పూర్తయ్యాక కాఫర్ డ్యామ్, షీట్‌పైల్స్‌ను పూర్తిగా తొలగించకపోవడంతో వరద ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడి బరాజ్ దెబ్బతిందని జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ వ్యాఖ్యానించింది. ఇందుకు నీటిపారుదల శాఖ, నిర్మాణ సంస్థల నిర్లక్ష్యం కారణం కాదా? అని అధికారులను ప్రశ్నించగా 'పాక్షికంగా నిజమే'నని కాళేశ్వరం ప్రాజెక్టు రామగుండం సీఈ కె.సుధాకర్‌రెడ్డి అంగీకరించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని బరాజ్‌ల నిర్మాణంపై విచారణలో భాగంగా శనివారం ఆయన్ను కమిషన్ సుదీర్ఘంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది.

## అధికారులు ఏం చేస్తున్నారు?

### రోడ్డు ప్రాజెక్టులకు అటవీ అనుమతుల్లో జాప్యం తగదు
### మంత్రులు కోమటిరెడ్డి, కొండా సురేఖ ఆగ్రహం

**హైదరాబాద్:** రాష్ట్రంలో రోడ్డు నిర్మాణ ప్రాజెక్టులకు అటవీ అనుమతులివ్వడంలో నిర్లక్ష్యానికి తావు లేదని మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ స్పష్టం చేశారు. ఆయా ప్రాజెక్ట్‌లకు అటవీ అనుమతుల సాధనలో జాప్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య - మిగతా 2వ పేజీలో

# ప్రభుత్వ ఉద్యోగులకు ఒక డీఏ మంజూరు



### కులగణనకు ఇంటింటి సర్వే నవంబర్ 4 లేదా 5న రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం

- ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- 'జీవో 317'ఉద్యోగులకు స్పౌజ్, ఆరోగ్యం, పరస్పర బదిలీలు
- మిగిలిన ఉద్యోగులతోపాటు జీవో 46 సమస్యలపై అసెంబ్లీలో చర్చ
- అనంతరం కేంద్రం ఆమోదానికి ప్రతిపాదనలు
- పీపీపీ విధానంలో ఆర్ అండ్ బీ,పంచాయతీరాజ్ రోడ్ల అభివృద్ధి
- రూ. 24,269 కోట్లతో మెట్రో రెండో దశకు ఓకే

### మంత్రివర్గ భేటీలో కీలక నిర్ణయాలు.. వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం

**హైదరాబాద్:** రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, కులగణన సర్వేను నవంబర్ 4 లేదా 5న ప్రారంభించి 30లోగా పూర్తి చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. సర్వేకు సంబంధించిన ప్రశ్నావళి, విధివిధానాలను ఆమోదించింది. రాష్ట్రంలో కులగణన నిర్వహించాలని ఫిబ్రవరి 17న శాసనసభలో తీర్మానం చేయడంతో పాటు ఇప్పటికే జీవో 18 ప్రభుత్వం జారీ చేయగా సీఎం రేవంత్ సోమ వారం రాష్ట్ర నోడల్ అధికారి, జిల్లా కలెక్టర్లతో సమావేశమై సర్వేపై దిశానిర్దేశం చేయనున్నారు. శనివారం సచివాలయంలో సీఎం రేవంత్ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. జిల్లా, మండల స్థాయిలోని 80 వేల మంది అధికారులు, సిబ్బందికి కులగణనపై శిక్షణ అందించనున్నట్లు పొన్నం తెలిపారు. ఒక్కో ఎన్యూమరేటర్‌కు 150 ఇళ్లను కేటాయించి సర్వే పూర్తి చేయడానికి 3, 4 రోజుల సమయం ఇస్తున్నామన్నారు. 15-20 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా సర్వే పూర్తికానుందని... ఇప్పటికే షెడ్యూల్‌ను సిద్ధం చేసినట్లు వివరించారు. గత ప్రభుత్వం ఒక్క రోజులో కుటుంబ సర్వే నిర్వహించి వివరాలను బయటపెట్టలేదని.. కానీ తాము సర్వే ముగిశాక సమాచారాన్ని, ప్రయోజనాలను ప్రజా బాహుళ్యంలో ఉంచి పారదర్శకంగా వ్యవహరిస్తామని పొన్నం తెలిపారు. సర్వేలో సరైన సమాచారం ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

**దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం..**

దీపావళి కానుకగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రతి గ్రామంలో గ్రామసభ పెట్టి కులమతాలు, పార్టీలకు అతీతంగా పేదల్లో బహు పేదలను ఎంపిక చేయాలని నిర్ణయించామన్నారు. దీపావళి మర్నాడు లేదా ఆ తర్వాతి రోజున సీఎంతోపాటు మంత్రులం స్వయంగా మొగ్గ వేసి



## దండుపాళ్యం ముఠాలా సీఎం సోదరులు

- అన్ని వర్గాలపై కాంగ్రెస్ సర్కార్ అమానుషం
- మళ్లీ ఉద్యమ దృశ్యాలు: కేటీఆర్
- ప్రజల పక్షాన నిలబడింది బీఆర్ఎస్సే
- బీఆర్ఎస్‌లో చేరిన కొడంగల్ కాంగ్రెస్ మాజీ ఎంపీపీ,బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మాసిటీని వద్దే వద్దన్న రేవంత్‌రెడ్డి.. అధికారంలోకి రాగానే ప్లేటు ఫిరాయించిండు..దీపం ఉండంగనే ఇల్లు చకబెట్టుకోవాలనే ఆలోచనతో కాంగ్రెస్ నేతలు మూటలు కట్టుకునే పనిలో మునిగి తేలుతున్నారు. - కేటీఆర్

**హైదరాబాద్, అక్టోబర్ 26:** సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లోనే కాంగ్రెస్‌పై తిరుగుబాటు మొదలైందని, ఆ పార్టీ నాయకులు - మిగతా 2వ పేజీలో

## పొంగులేటి పేల్చే బాంబుకోసం నిరీక్షణ



- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సంప్రదింపుల్లో ఉన్నారు
- కేటీఆర్ పక్కనున్నోళ్లే మాట్లాడుతున్నారు
- ఆయన తప్పులకు పదేళ్లు జైల్లో పెట్టాలి
- మహారాష్ట్ర ఎన్నికల తర్వాత కమిటీలు
- ప్రతిపక్ష నేతగానూ కేసీఆర్ ఫెయిల్
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 26:** ప్రతిరోజూ కేటీఆర్ పక్కనే ఉండి సలహాలిచ్చే ఎమ్మెల్యేలు తనతో టచ్‌లో ఉన్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. తామెవ్వరినీ పార్టీలోకి రావాలని ఆహ్వానించడం లేదని, వారే అక్కడ ఉండలేక వస్తానని అంటున్నారని చెప్పారు. శనివారం - 2వ పేజీలో

## స్కిల్స్ యూనివర్సిటీకి 'మేఘా'రూ.200 కోట్లు



- సీఎస్ఆర్ కింద భవనాలు నిర్మించేందుకు సుముఖత
- సీఎం రేవంత్‌రెడ్డితో సంస్థ ప్రతినిధుల సంప్రదింపులు
- ప్రభుత్వంతో ఎంవోయూ

**హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిన 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' భవనాల నిర్మాణానికి మేఘా ఇంజనీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎస్) సంస్థ ముందుకు వచ్చింది. యూనివర్సిటీ భవన సముదాయం నిర్మాణం కోసం సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల నుంచి రూ.200 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. ప్రపంచ స్థాయి లో అధునాతన వసతులు ఉండేలా మేఘా సంస్థ యూనివర్సిటీ భవనాలను నిర్మిస్తుంది. ఈ మేర కు శనివారం సీఎం రేవంత్ రెడ్డితో 'మేఘా'ఎండీ కృష్ణారెడ్డితో పాటు సంస్థ ప్రతినిధుల బృందం సచివాలయంలో సంప్రదింపులు జరిపింది. ముఖ్యమంత్రితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, - మిగతా 2వ పేజీలో



## ఆస్తులు కాపాడుకోడానికే కాంగ్రెస్‌లోకి

- రాజకీయ భవిష్యత్తు కోసమే ఎమ్మెల్యేల చేరికలు
- గంగారెడ్డి హత్యపై నిష్పక్షపాత విచారణ జరగాలి
- టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్
- ఫిరాయింపులతో క్యాడర్ ఆత్మస్థైర్యం కోల్పోయింది
- కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆవేదన

**జగిత్యాల రూరల్, అక్టోబర్ 26:** అక్రమంగా కూడబెట్టిన ఆస్తులను కాపాడుకునేందుకు, రాజకీయ భవిష్యత్తు కోసమే ఇతర పార్టీల ఎమ్మెల్యేలు అధికార పార్టీ కాంగ్రెస్‌లో చేరుతున్నారని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ తెలిపారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అనుచరుడు జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు - మిగతా 2వ పేజీలో

## మూసీ నిర్వాసితుల కోసం టవర్లు



- సకల సౌకర్యాలతో నిర్మిస్తాం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- వారికోసం ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తాం.. మహిళలకురూ.1,000 కోట్ల వడ్డీలేని రుణాలిస్తాం
- మూసీ, ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టులతో రాష్ట్ర అభివృద్ధి పరుగులు

2 లో

## వెట్టి నుంచి విముక్తి కల్పించండి..

- 39 మంది కానిస్టేబుళ్ల సస్పెన్షన్..
- టీజీఎస్పీ సిబ్బందిపై పోలీసు శాఖ చర్య
- ఆందోళనలను ప్రేరేపిస్తున్నారని వేటు
- నిరసనలను సహించం: డీజీపీ జితేందర్
- బెటాలియన్లలో మట్టి పనులు చేయిస్తున్నారు
- వాగులో ఇసుక, క్యాంపులో పైపులు మోస్తున్నాం
- ఎస్పీ కాళ్లు మొక్కి.. కానిస్టేబుళ్ల కంటతడి
- సిరిసిల్ల, హనుమకొండ, నల్లగొండలో నిరసన

2 లో





## నేను.. రేవంత్ ఫైటర్స్!

- కేటీఆర్, హరీశ్‌రావులు డబుల్ లుచ్చాలు
- బీఆర్ఎస్ సోషల్ మీడియా రెచ్చగొడుతోంది.. దాని కోరలు పీకేస్తం
- రేవంత్ చిట్టి నాయుడు కాదు.. గట్టి రెడ్డి
- ఆయన్ని బీఆర్ఎస్ నేతలు పది నెలలకే భరించలేకపోతున్నరు
- ఇంకా నాలుగేళ్లు భరించాలి.. ఆ తర్వాత ఐదేళ్లూ అధికారం మాదే: జగ్గారెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 26:** "మా మాటలు మొరటైనా నేను, సీఎం రేవంత్‌రెడ్డి మంచోళ్లం. కేటీఆర్.. నీ సోషల్ మీడియాను అదుపులో పెట్టుకో. నీకు కొంచెం గౌరవం ఇస్త. కాదని మాపై తప్పుడు రాతలు రాయిస్తే.. రాసినవాడిని ఖైరతాబాద్ సెంటర్‌కు తీసుకువచ్చి పీజేఆర్ విగ్రహం వద్ద ముక్కు నేలకు రాయిస్తా. నిన్ను, హరీశ్‌రావును నడి బజారులో నిలదీస్తం" అని టీపీసీసీ - 2వ పేజీలో

# ప్రభుత్వ ఉద్యోగులకు ఒక డీఏ మంజూరు

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణ పనులను ప్రారంభిస్తామని చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఐదు పెండింగ్ డీఏలను చెల్లించాల్సి ఉండగా దీపావళి కానుకగా 2022 జనవరి నుంచి రావాల్సిన ఒక డీఏను మంజూరు చేశామని పొంగులేటి చెప్పారు. ఉద్యోగ సంఘాల నేతలతో జరిపిన చర్చల్లో సీఎం, డిప్యూటీ సీఎం ఇచ్చిన హామీ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. అలాగే జీవో 317 కింద గత ప్రభుత్వ హయాంలో దూర ప్రాంతాలకు బదిలీ అయిన ఉద్యోగులను స్పౌజ్, ఆరోగ్య, పరస్పర కేటగిరీల కింద తక్షణమే సొంత ప్రాంతాలకు బదిలీలు నిర్వహించాలని నిర్ణయించామని వివరించారు. జీవో 317 కింద దూర ప్రాంతాలకు వెళ్లిన ఇతర ఉద్యోగుల సమస్యతోపాటు ఉద్యోగ నియామకాలకు జీవో 46తో ఉన్న ఇబ్బందుల పరిష్కారానికి చట్ట రీత్యా, కోర్టుల రీత్యా చిక్కులున్న నేపథ్యంలో తదుపరి అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి కేంద్రం ఆమోదం కోసం పంపాలని నిర్ణయించామని పొంగులేటి తెలిపారు. ఉద్యోగులకు ఒక డీఏ చెల్లిస్తే ప్రభుత్వంపై రూ. 3 వేల కోట్ల భారం పడనుందని.. అందుకు ప్రతి నెలా రూ. 230 కోట్లు అదనంగా కావాలని పొన్నం తెలిపారు.

### నాలుగు కేటగిరీలుగా మిల్లర్ల విభజన..

రాష్ట్రంలో మిల్లర్లను నాలుగు విభాగాల కింద విభజిస్తూ కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఎలాంటి ఆరోపణలు లేని మిల్లర్లకు ప్రథమ కేటగిరీ, ప్రభుత్వ నోటీసులకు స్పందించి చెల్లింపులు చేసిన వారిని రెండో కేటటిరీ, నోటీసులిచ్చినా చెల్లింపులు చేయక రికవరీకి గురైన వారిని మూడో కేటగిరీగా విభజించి వారి నుంచి బ్యాంకు గ్యారెంటీలు తీసుకున్న తర్వాత ధాన్యం సేకరణలో అనుమతించాలని, ఇంకా డిఫాల్టర్లుగా మిగిలిపోయిన వారిని అనుమతించరాదని నిర్ణయించామన్నారు. మిల్లర్ల న్యాయమైన సమస్యల పరిష్కారానికి పొరుగు రాష్ట్రాల్లో అవలంభిస్తున్న ఉత్తమ విధానాలను పరిశీలించి ఆమోదించామని చెప్పారు.

### రూ. 24,269 కోట్లతో మెట్రో రెండో దశ

హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టును కేంద్రంతో కలిసి జాయింట్ వెంచర్ కింద నిర్మించాలని కేబినెట్ నిర్ణయించింది. నాగోల్-శంషాబాద్, రాయదుర్గ్-కోకాపేట, ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట, మియాపూర్-పటాన్‌చెరు, ఎల్బీనగర్-హయత్‌నగర్ కారిడార్లలో 76.4 కి.మీ. కొత్త మెట్రో రైల్వే లైన్‌ను రూ. 24,269 కోట్ల అంచనాలతో ఏర్పాటు చేయడానికి రూపొందించిన డీపీఆర్‌ను కేంద్రానికి పంపేందుకు మంత్రివర్గం ఆమోదించింది.

### పీపీపీ విధానంలో రోడ్ల అభివృద్ధి

పంచాయతీరాజ్ శాఖ, ఆర్ అండ్ బీ పరిధిలో 16%-%17 వేల కి.మీ. కొత్త రోడ్ల నిర్మాణం/పునరుద్ధరణ పనుల విషయంలో మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి తప్పనిసరిగా బీటీ రోడ్డు, ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డు, ప్రతి జిల్లా కేంద్రం నుంచి హైదరాబాద్‌కు 4 లేన్ల రోడ్లను నిర్మించాలన్న ప్రతిపాదనలను ఆమోదించింది. ప్రతి ఉమ్మడి జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకుని పీపీపీ విధానంలో వచ్చే 4 ఏళ్ల పూర్తి చేయాలని నిర్ణయించింది. ఇందుకు రూ. 25 వేల కోట్ల నుంచి రూ. 28 వేల కోట్ల వ్యయం కానుందని ప్రాథమికంగా అంచనా వేసింది.

### మరికొన్ని నిర్ణయాలు..

- ఉస్మానియా ఆస్పత్రి నూతన భవన నిర్మాణానికి గోషామహల్ స్టేడియం స్థలాన్ని అప్పగించడంతోపాటు ములుగులోని గిరిజన వర్సిటీకి 211 ఎకరాల భూమిని, స్పోర్ట్స్ వర్సిటీకి గచ్చిబౌలి స్టేడియాన్ని అప్పగించాలనే ప్రతిపాదనలకు ఆమోదం.
- మధిర, వికారాబాద్, హుజూర్‌నగర్‌లో స్కిల్స్ వర్సిటీకి అనుబంధంగా కొత్త ఐటీఐల మంజూరు.
- కొత్తగా ఏర్పడిన 8 కోర్టులు, రెండు వైద్య కళాశాలలకు సిబ్బంది మంజూరు.
- కేంద్ర ప్రభుత్వ పాలసీకి అనుగుణంగా పైలట్ ప్రాజెక్టులో భాగంగా కడెం ప్రాజెక్టులో పూడికతీతకు ఆమోదం. అన్ని ప్రాజెక్టుల్లో 23 శాతం పూడికతో నిండి ఉన్నాయని, భవిష్యత్తులో వాటిలోని పూడిక తొలగిస్తామని పొంగులేటి తెలిపారు. సినీనటుడు బాలకృష్ణకు స్టూడియో నిర్మాణానికి ఎలాంటి స్థలం కేటాయించలేదని ఓ ప్రశ్నకు బదులిచ్చారు.

### దీపావళికి ముందే పొలిటికల్ బాంబుల పేలుళ్లు

రాష్ట్రంలో పొలిటికల్ బాంబులు ఒకట్రెండు రోజుల్లో పేలబోతున్నాయని దక్షిణ కోరియా పర్యటన సందర్భంగా తాను చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి స్పందించారు. దీపావళి టపాసుల కంటే ముందే ఇవి పేలుతాయని స్పష్టం చేశారు. కాగా, దక్షిణ కొరియాలో అమలైన నదుల పునరుజ్జీవ ప్రాజెక్టు గురించిన వివరాలను మంత్రులు పొంగులేటి, పొన్నం తమ సహచరులకు వివరించినట్లు సమాచారం.

# స్కిల్స్ యూనివర్సిటీకి 'మేఘా' రూ.200 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్‌యాదవ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. అకడమిక్ బిల్డింగ్, వర్క్ షాపులు, తరగతి గదులతో పాటు హాస్టల్ భవనాలు నిర్మిస్తామని కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి తెలిపారు. ఇప్పటికే ఆర్కిటెక్ట్‌లతో తయారు చేయించిన యూనివర్సిటీ భవన నిర్మాణ నమూ నాలను, డిజైన్లను ఈ సమావేశంలో ప్రదర్శించారు. వారం రోజుల్లోగా భవన డిజైన్లకు తుది రూపు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. నవంబర్ 8వ తేదీ నుంచి వర్సిటీ భవనాల నిర్మాణ పనులు ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ నేపథ్యంలో యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో మేఘా సంస్థ శనివారం అవగాహన ఒప్పందం (ఎంవోయూ) చేసుకుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, యూనివర్సిటీ వైస్ చాన్సలర్ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు సమక్షంలో ఎంవోయూపై సంతకాలు జరిగాయి. హైదరాబాద్ శివారులోని కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో 57 ఎకరాల విస్తీర్ణంలో యూనివర్సిటీ నిర్మాణానికి సీఎం రేవంత్ ఇటీవల భూమి పూజ చేసిన సంగతి తెలిసిందే.

# వెట్టి నుంచి విముక్తి కల్పించండి..

**హైదరాబాద్, అక్టోబరు 26:** రాష్ట్రంలోని వివిధ బెటాలియన్లలో జరుగుతున్న ఆందోళనలను పోలీసు శాఖ సీరియస్‌గా తీసుకుంది. సెలవుల విషయంలో ఇదివరకు ఉన్న పద్ధతినే అమలు చేస్తామని ప్రకటించినా.. నిరసనలు ఆగకపోవడంతో ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ ఉద్యోగంలో ఉండి ధర్నాలు, ఆందోళనలకు నాయకత్వం వహిస్తున్న వారు, న్యూస్ ఛానెల్స్‌కి ఇంటర్వ్యూలు ఇస్తూ, సోషల్ మీడియాలో పోస్టింగ్స్ చేస్తూ.. ఆందోళనలను ప్రేరేపిస్తున్న వారిని పోలీసు శాఖ గుర్తించింది. తీవ్రమైన క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడుతున్న 39 మందిని గుర్తించి సస్పెండ్ చేసింది. వీరిలో కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు ఉన్నారు. పోలీస్ యూనిఫాం క్రమశిక్షణకు మారుపేరని, యూనిఫాం సర్వీసలో ఉండి నిరసనలకు దిగడం సరికాదని డీజీపీ జితేందర్ అన్నారు. టీజీఎస్పీ విధులు కొన్ని దశాబ్దాల నుంచి అమల్లో ఉన్నాయని తెలిపారు. పోలీస్ నియామక సమయంలోనే కానిస్టేబుళ్లను సివిల్, ఏఆర్, స్పెషల్ పోలీసగా ఎంపిక చేస్తారని వివరించారు. విభాగాల వారీగా సిబ్బంది పనితీరు ఉంటుందన్నారు. తెలంగాణ పోలీసలకు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే వేతనాలు ఎక్కువగానే ఉన్నాయని, ఆరోగ్య భద్రత, ఇతర అనేక సంక్షేమ పథకాలు అమల్లో ఉన్నాయని డీజీపీ చెప్పారు. ఏవైనా సమస్యలు ఉంటే బెటాలియన్లలో నిర్వహించే 'దర్బార్'లో ఉన్నతాధికారుల దృష్టికి తేవాలన్నారు. యూనిఫాం సర్వీస్ సిబ్బంది ఆందోళనలు నిర్వహించడం తీవ్రమైన విషయమని తెలిపారు. టీజీఎస్పీ సిబ్బంది సమస్యలను పోలీస్ శాఖ సానుభూతితో పరిశీలిస్తుందని డీజీపీ తెలిపారు. ఆందోళనలకు దిగితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. "పోలీస్ జాబ్ అంటే ఎంతో ఇష్టంతో.. కష్టపడి సాధించుకున్నాం. అందరికీ ఒకే రకంగా శిక్షణ ఇచ్చారు. స్పెషల్ పోలీస్ అంటూ మమ్మల్ని బెటాలియన్‌లో కానిస్టేబుళ్లుగా మార్చి వెట్టి చాకిరీ చేయిస్తున్నారు. బెటాలియన్‌లో మట్టి పనులు చేయించడంతోపాటు నిర్మాణ పనులకు ఉపయోగిస్తున్నారు. పోలీస్ డ్యూటీలకు సంబంధం లేకుండా వాగులో ఇసుక తేవడం, మిషన్ భగీరథ పైపులు తేవడం వంటివి చేయిస్తున్నారు" అని సిరిసిల్లలోని 17వ పోలీస్ బెటాలియన్ కానిస్టేబుళ్లు ఆవేదన వ్యక్తం చేశారు. బెటాలియన్‌లో తమతో చేయిస్తున్న పనుల వీడియోలను చూపించారు. శనివారం బెటాలియన్‌లో కమాండెంట్ పోలీస్ కార్యాలయం ఎదుట కానిస్టేబుళ్లు ధర్నా చేశారు. తమిళనాడు, కర్ణాటకలో ఉన్న పోలీస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రా అధికారులు తమపై పెత్తనం చేస్తున్నారని ధ్వజమెత్తారు. విషయం తెలుసుకున్న ఎస్పీ అఖిల్ మహాజన్ బెటాలియన్‌కు చేరుకుని కానిస్టేబుళ్ల ఆవేదన విన్నారు. ఈ క్రమంలో పోలీస్ కానిస్టేబుళ్లు ఎస్పీ కాళ్ల మీదపడి వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పించాలని, ఒకే పోలీస్ విధానం అమలు చేయాలని కోరారు. ఎస్పీ ఎదుట పోలీసులు కంటతడి పెట్టడం అందరినీ కలచివేసింది. మరోవైపు, హనుమకొండ జిల్లా మామునూరులోని టీజీఎస్పీ 4వ బెటాలియన్‌కు చెందిన 260 మంది బెటాలియన్ ప్రధాన ద్వారం వద్ద బైఠాయించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం ఒకే రాష్ట్రం, ఒకే పోలీస్ వ్యవస్థ అమలు చేయాలని కోరారు. వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. నల్లగొండ సమీపంలోని అన్నెపర్తి 12వ బెటాలియన్‌లో ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఇటీవల బెటాలియన్ పోలీసుల సెలవుల విషయంలో వారి కుటుంబసభ్యులు ధర్నా చేయడంతో అధికారులు ఆరుగురు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేశారు. ఈ నేపథ్యంలో శనివారం బెటాలియన్‌లో పోలీసులు ఆందోళనకు దిగారు. సస్పెన్షన్‌ను ఎత్తేయాలని డిమాండ్ చేయడంతో పాటు ఇటీవల నల్లగొండ రూరల్ ఎస్ఐ సైదా బాబు తమ కుటుంబ సభ్యులతో వ్యవహరించిన తీరుపై వారు నిరసన తెలిపారు.

### కొనసాగుతున్న కుటుంబ సభ్యుల ఆందోళనలు..

'ఒక రాష్ట్రం.. ఒకే పోలీస్' నినాదంతో తెలంగాణ స్పెషల్ పోలీసు కుటుంబ సభ్యు లు చేస్తున్న ఆందోళనలు కొనసాగుతున్నాయి. మంచిర్యాల జిల్లా గుడిపేటలోని 13వ బెటాలియన్‌కు చెందిన కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు శనివారం మంచి ర్యాలలో రాస్తారోకో చేశారు. ఆదిలాబాద్ జిల్లా యాపల్‌గూడలోని రెండో బెటాలి యన్ కాని స్టేబుళ్ల కుటుంబ సభ్యులు ఆదిలాబాద్ కలెక్టరేట్ చౌరస్తాలో బైఠాయిం చారు. కొత్తగూడెం జిల్లా చాతకొండకు చెందిన ఐఆర్ 6వ బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుం బసభ్యులు లక్ష్మీదేవిపల్లి ప్రధాన రోడ్డుపై బైఠాయించారు. సుమారు 800 ఆందోళన చేయడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. అంతకు ముందు వీరంతా లక్ష్మీదేవిపల్లి ప్రధాన రహదారిపై ప్రదర్శనగా కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి ఎంజీ రోడ్డు వరకు ప్రదర్శన నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నంలోని 3వ బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబసభ్యులు ఇబ్రహీం పట్నం బస్టాం డు ఎదుట రాస్తారోకో చేశారు. ఆందోళనకారులను అరెస్టు చేసేందు కు యత్నిం చడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. చివరకు డీసీపీ సూచన మేరకు రాస్తారోకో విరమించిన ఆందోళనకారులు అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు.?

# అధికారులు ఏం చేస్తున్నారు?

(మొదటి పేజీ తరువాయి)

ధోరణి రాష్ట్ర ప్రగతికి ప్రతిబంధకంగా మారిందని అన్నారు. శనివారం సచివాలయంలో రోడ్లు, భవనాలు, అటవీ శాఖల అధికారులతో ఇద్దరు మంత్రులు నిర్వహించిన సమీక్షలో పలు రహదారుల పరిస్థితిపై చర్చించారు. రాష్ట్రంలో ఐదేళ్లుగా 7 రోడ్డు ప్రాజెక్టుల పనులు, నాలుగేళ్లుగా ఒక ప్రాజెక్టు, మూడేళ్లుగా 20 ప్రాజెక్టులు, ఏడాది కాలంగా 31 ప్రాజెక్టులు అటవీ అనుమతులు లేక ఆగిపోయాయని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. గత ఐదేళ్లుగా ఇన్ని అనుమతులు పెండింగ్ లో ఉంటే రెండు శాఖల అధికారులు ఏం చేస్తున్నారని మంత్రి ప్రశ్నించారు. కేంద్రం నుంచి అనేక రహదారులకు అనుమతులు సాధించినా ఒక్కడ అనుమతులు లేక కొత్త రోడ్ల మంజూరీ గురించి కేంద్రాన్ని అడగడం ఇబ్బందిగా మారిందన్నారు. అటవీ అనుమతుల కోసం ఉమ్మడి జిల్లాల వారీగా పర్యవేక్షణాధికారులను నియమించాలని ఈ సందర్భంగా అటవీశాఖ ముఖ్యకార్యదర్శి అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డోబ్రియల్‌లను మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. డీఎఫ్ఓల స్థాయిలో 11 అటవీ అనుమతుల ఫైళ్ల ఆలస్యంపై అధికారులను ఆమె ప్రశ్నించారు. అటవీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి ఫైళ్ల పరిష్కారంలో అనవసర జాప్యం లేకుండా ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి కోమటిరెడ్డికి హామీనిచ్చారు. కాగా, అటవీ అనుమతుల సాధన పర్యవేక్షణకు ఆర్అండ్‌బీ శాఖ పరిధిలో ఎస్ఈ స్థాయి అధికారిని ప్రత్యేకంగా నియమిస్తామని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

# దండుపాళ్యం ముఠాలా సీఎం సోదరులు

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్‌లో చేరడమే ఇందుకు నిదర్శనమని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. శనివారం నందినగర్‌లోని కేటీఆర్ నివాసంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కొడంగల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ మాజీ ఎంపీపీ దయాకర్‌రెడ్డి, అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ నుంచి పోటీచేసిన నర్మద బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గులాబీ కండువాలు కప్పుకొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కొడంగల్‌లో ఫార్మా కంపెనీ వద్దే వద్దన్న రేవంత్‌రెడ్డి ఇప్పుడు కంపెనీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తుండడంతో స్థానికులు తరిమికొట్టే పరిస్థితి వచ్చిందని ఎద్దేవాచేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా కొడంగల్ నియోజకవర్గాన్ని తకువ ఖర్చుతో సస్యశ్యామలం చేసే ప్రణాళికలు పకనపెట్టి, కేవలం కమీషన్ల కోసం కొడంగల్ లిఫ్ట్ ప్రాజెక్టు చేపట్టారని మండిపడ్డారు. మొన్నటిదాకా రేవంత్‌రెడ్డి తిట్టిపోసిన మేఘా ఇంజినీరింగ్ కంపెనీకి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన రాఘవ కంపెనీకి కాంట్రాక్టు కట్టబెట్టడం వెనుక ఉన్న మతలబేమిటో అర్థం చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా కలిసికట్టుగా పనిచేసి కొడంగల్‌లో కాంగ్రెస్‌ను మట్టికరిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

### ఎక్కడ చూసినా ఉద్యమకాలం దృశ్యాలే

తెలంగాణలో ఎక్కడ చూసినా మళ్లీ ఉద్యమ కాలం నాటి దృశ్యాలే కనిపిస్తున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. అప్పుడూ ఇప్పుడూ ప్రజల ప్రత్యర్థి కాంగ్రెస్సేనని ధ్వజమె త్తారు. ఏనాటికైనా ప్రజల పక్షాన నిలబడింది.. నిలబడేది బీఆర్ఎస్సేనని స్పష్టం చేశారు. రైతు భరోసా, రైతు రుణమాఫీతో రైతులకు ధోకా చేసింది కాంగ్రెస్ పార్టీయేనని విమర్శించారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దుర్మార్గంగా వ్యవహరించిందని, ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాల జాతర అని డబ్బా కొట్టి హామీలకు పాతరే సిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ హయాంలో సకల జనులు సంక్షేమంతో ఉంటే నేడు కాంగ్రెస్ పాలనలో సంక్షోభం వైపు వెళ్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు.

### కర్షక ద్రోహి కాంగ్రెస్

కాంగ్రెస్ పార్టీ కర్షకుల ద్రోహిగా మారిందని కేటీఆర్ ఆగ్ర హం వ్యక్తంచేశారు. బోనస్ మాట దేవుడెరుగు తెల్లబంగారం తెల్లబోతున్నదని మండిపడ్డారు. సర్కారు నిర్లక్ష్యం వల్ల పత్తిరైతు దళారుల చేతిలో చిత్తవుతున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) సాకులు చూపి కొనుగోళ్లు నిలిపేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఆగమైపోతున్న పత్తిరైతును పట్టించుకోవాలన్న సోయి సర్కారుకు లేదని మండిపడ్డారు.

# ఆస్తులు కాపాడుకోడానికే కాంగ్రెస్‌లోకి..

(మొదటి పేజీ తరువాయి)

మారు గంగారెడ్డి (58) ఇటీవల దారుణ హత్యకు గురి కాగా శనివారం ఆయన భార్య లక్ష్మి, ఇద్దరు కూతుళ్లను మధుయాష్కీగౌడ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్‌తో కలిసి గంగారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మధుయాష్కీ మీడియాతో మాట్లాడుతూ.. పార్టీలో కొత్తగా చేరిన వారి అనుచరులకు నామినేటెడ్ పోస్టులు ఇస్తామని ఏ హామీ ఇవ్వలేదని స్పష్టంచేశారు. జగి త్యాల పోలీసుల నిర్లక్ష్యంతోనే గంగారెడ్డి హత్య జరిగిందని, ఆయన హత్యకు గురికావడం బాధాకరమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి, కాంగ్రెస్ నాయకులు హత్యకు గురికావడం దురదృష్టకరమని వాపోయారు. ఎవరి ప్రోద్బలం, ఎవరి అండతో పోలీసులు ఇలా వ్యవహరిస్తు న్నారో తెలియాలని, గంగారెడ్డి హత్యపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఫిరాయింపులతో కాంగ్రెస్ క్యాడర్ అంతా ఆత్మెస్థైర్యం కోల్పోయిందని వాపో యారు. గంగారెడ్డి హత్యలో పోలీసుల నిర్లక్ష్యం ఉందని, ఆయనను వాట్సాప్‌లో బెదిరించినా జగిత్యాల పోలీసులు పట్టించుకోలేదని పేర్కొన్నారు. డయల్ 100కు ఫోన్ చేసినా పోలీసుల నుంచి రెస్పాన్స్ రాలేదని చెప్పారు. దసరా పండుగ రోజున డీజేలు పగులగొట్టినా పట్టించుకోలేదని, కుట్రలు, వాస్తవాలను వెలికితీయకుండానే పాతకక్షలు అని పోలీసులు చెప్తున్నారని, ఓ నేరస్థుడు పోలీస్ స్టేషన్‌లో రీల్స్ చేసినా పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ఉన్నతాధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు.

# నేను.. రేవంత్ ఫైటర్స్!

(మొదటి పేజీ తరువాయి)

కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ వాళ్లను లుచ్చాలంటూ మాట్లాడుతున్న కేటీఆర్, హరీశ్‌రావులే డబుల్ లుచ్చాలని దుయ్యబట్టారు. అధికారం పోయేసరికి వారికి పిచ్చిపట్టినట్టుందన్నారు. కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్‌రెడ్డిని ఎప్పుడు బద్నాం చేద్దామా? నాలుగేళ్లు ఎప్పుడు గడుస్తాయా? అని ఎదురు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా దండుపాళ్యం బ్యాచ్‌లా తయారైందని.. తమపై బుస కొట్టి రెచ్చగొడుతున్న దాని కోరలను పీకేస్తామని హెచ్చరించారు. గాంధీభవన్‌లో శనివారం జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఒకరిద్దరు కలెక్టర్లకు పదిసార్లు ఫోన్లు చేసినా ఎత్తలేదని, దాంతో వారిని తిట్టానని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడున్న మహిళా కలెక్టర్‌ను తాను తిట్టినట్లుగా బీఆర్ఎస్ సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అనని మాటలను అన్నట్లుగా పోస్టులు పెడితే మాకు కోపం రాదా? కోపం వచ్చి నేను హరీశ్, కేటీఆర్‌ను తిట్టనా? అందుకే బేవకూఫ్ కథలు చేయవద్దని చెబుతున్న. పోస్టు పెట్టిన వాడు దొరికితే ఖైరతాబాద్‌లో బట్టలూడదీసి కొట్టేవాడిని' అని జగ్గారెడ్డి అన్నారు. పోస్టు పెట్టినవాడి ఫొటో బయట పెడుతున్నానని, వాడు ఎక్కడున్నా.. తీసుకురావాలని కాంగ్రెస్ కార్యకర్తలను కోరారు. అమెరికా, లండన్, దుబాయిలో ఉండి.. కేటీఆర్ ఫొటోలు పెట్టుకుని బీఆర్ఎస్ సోషల్ మీడియాలో తమను ట్రోల్ చేస్తున్నారని జగ్గారెడ్డి వెల్లడించారు. కాంగ్రెస్ ఎన్నారైలు వారిని ఇండియాకు ఎత్తుకురావాలని, విమానం చార్జీలు పెట్టుకుంటానని అన్నారు. 'సీఎం రేవంత్, జగ్గారెడ్డి, మంత్రులు ఎట్లా కనపడుతున్నరు వాళ్లకు? మాతో కుస్తీ పట్టలేరు. కొట్లాడలేరు. రాజకీయం ఎట్లా చేయాలో తెలియదా? అది చేతకాక.. సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడుతున్నరు' అని మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి.. చిట్టినాయుడు కాదు గట్టి రెడ్డి అని జగ్గారెడ్డి అన్నారు. రేవంత్ తొడ కొడితే కేటీఆర్‌కు కాళ్లు వణుకుతాయన్నారు. ఉద్యమం ముసుగులో నాడు ఆంధ్రావాళ్ల పేరు పెట్టి తిట్టారు కానీ.. కేటీఆర్, హరీశ్‌కు తిట్టే ధైర్యం కూడా లేదన్నారు. "నేను, సీఎం రేవంత్ ఫైటర్లం. ధైర్యంలో కేటీఆర్, హరీశ మాతో పోటీ పడలేరు. వారిలాగా ఆంధ్రోళ్ల పేరు అడ్డం పెట్టుకుని తిట్టం. కేటీఆర్, హరీశ్ పిల్లచేష్టలు మానుకుంటే మంచిది" అని హితవు పలికారు. సీఎం రేవంత్ః పని మొదలుపెట్టి పది నెలలే అయినా బీఆర్ఎస్ వాళ్లు తట్టుకోలేక పోతున్నారని, ఇంకా నాలుగేళ్లు వాళ్లు భరించాలని పేర్కొన్నారు. ఆ తర్వాత ఐదేళ్లూ తామే అధికారంలో ఉండేందుకు ప్లాన్ చేస్తున్నమని చెప్పారు.

# పొంగులేటి పేల్చే బాంబుకోసం నిరీక్షణ

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీలో ఆయన మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ చేశారు. సెమీసలో గెలిచామని అయితే తమకు ఫైనల్ 2028లో రాబోయే ఎన్నికలేనని చెప్పారు. అప్పుడు దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ సీఎంగానే కాదని, చివరికి ప్రతిపక్ష నేతగానూ ఫెయిల్ అయ్యారని ఆయన ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, భూ ఆక్రమణలు, విద్యుత్ కొనుగోలు, కాళేశ్వరం.. ఇలా అన్ని అక్రమాలపై ప్రభుత్వం సీరియస్ గానే ఉందని, అన్నింటిపై సమగ్ర విచారణ జరుగుతోందని తెలిపారు. కేటీఆర్ చేసిన తప్పులకు రెండు, మూడేళ్ల జైలుశిక్ష సరిపోదని, కనీసం పదేళ్లయినా జైలులో ఉండాలన్నారు. విద్యుత్ చార్జీలు పెంచుతారనేది అసత్య ప్రచారమేనని కొట్టి పారేశారు. తెలంగాణలో కాంగ్రెస్ కొత్త కమిటీలకు అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని మహేశ్‌గౌడ్ తెలిపారు. పాత, కొత్త కలయికలతో, సమన్వయంతో ముందుకెళతామని, సమర్థులకే పీసీసీ, డీసీసీ కమిటీల్లో అవకాశం కల్పిస్తామని చెప్పారు. మహారాష్ట్ర ఎన్నికల తర్వాత కొత్త కమిటీలను ప్రకటించే అవకాశం ఉందన్నారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సన్నిహితుడి హత్యతో మనస్తాపానికి గురయ్యారని, అందుకే అలా మాట్లాడుతున్నారని చెప్పారు. భవిష్యత్తు తరాల కోసమే హైడ్రా, మూసీ పునరుజ్జీవం కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ప్రజలకు అన్ని విషయాలు వివరించి, జీహెచ్ఎంసీ ఎన్నికలకు వెళతామని చెప్పారు. మంత్రి పొంగులేటి ఏ పొలిటికల్‌బాంబు పేలుస్తారో చూడాలన్నారు. ఆయన ఎందుకు అలాంటివ్యాఖ్యలు చేశారో తెలియదని, కానీ.. ఆయన మంత్రిత్వ శాఖలకు సంబంధించి ఏమైనా అవినీతిని బయటికి తీస్తారేమోనని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్, ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేలను టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు.

# మూసీ నిర్వాసితుల కోసం టవర్లు

**హైదరాబాద్:** మూసీ నిర్వాసితులకు అద్భుతమైన జీవితాన్ని ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని.. నిర్వాసితులకు అక్కడే అద్భుతమైన టవర్లు నిర్మిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. నిర్వాసితులు సకల సౌకర్యా లతో ఉండేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. శనివారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో భట్టి ప్రసంగించారు. మూసీ నిర్వాసితుల పిల్లల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. నిర్వాసితులైన డ్వాక్రా మహిళల కు రూ.1,000 కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తామని.. చిన్న తరహా పరిశ్రమలు ఏర్పా టు చేసి ఉపాధి కల్పిస్తామని తెలిపారు. పరీవాహక ప్రాంతంలో మురుగునీటి శుద్ధి కోసం 39 ఎస్టీపీలు మంజూరు చేశామని భట్టి చెప్పారు. రియల్ ఎస్టేట్ డెవలపర్లకు బ్యాంకర్లతో ఉన్న సమస్యలపై త్వరలోనే ఎస్ఎల్‌బీసీ సమావేశం ఏర్పాటు చేసి స్పష్టత ఇస్తామని వివరించారు. గత ప్రభుత్వం తరహాలో అనుకూలంగా ఉన్న వాళ్లను దగ్గరికి తీసుకో వడం, లేని వాళ్లను దూరం పెట్టడం వంటి ఆలోచన తమకు లేదన్నారు.

**అద్భుతంగా ఫ్యూచర్ సిటీ..:** హైదరాబాద్‌లో జరుగు తున్న అభివృద్ధిపై కొన్ని నెలలుగా కావాలనే కొందరు విష ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క మండ పడ్డారు. మూసీ పునరుజ్జీవం, రీజినల్ రింగ్ రోడ్డుతో పాటు 30 వేల ఎకరాల్లో అద్భుతంగా నిర్మించనున్న ఫ్యూచర్ సిటీతో రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెడుతుంద న్నారు. ఎయిర్‌పోర్ట్ నుంచి 30 నిమిషాల్లో ఫ్యూచర్ సిటీకి చేరుకోవచ్చుని.. అక్కడ ప్రపంచ స్థాయి యూనివర్సిటీ, క్రికెట్ స్టేడియం వంటివెన్నో ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని రంగాలలో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లిబీ అక్టోబర్ 26(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాలాజీనగర్ డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలు మర్చిపోలేదని, హైదరాబాద్ మహా నగరాన్ని ప్రపంచంలోనే ప్రత్యేకమైన నగరంగా తీర్చిదిద్దారని తెలిపారు. గత పదినెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నగరంలోని అన్ని రంగాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనుల నిర్వహణకు ఒక్క రూపాయి కూడా వెచ్చించలేని స్థితికి జీహెచ్ఎంసి, జలమండలి విభాగాలు చేరాయని అన్నారు. గత ప్రభుత్వంలో వేలకోట్ల రూపాయలతో కూకట్ పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకున్నామని గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు వెళదామని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా మళ్ళీ తిరిగి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందటం ఖాయమన్నారు. అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనతో ప్రజలు ఇప్పటికే విసిగెత్తిపోయారని తెలిపారు. ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ మేరకు నాయకులు, కార్యకర్తలు అందరూ తమదైన కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష బాబురావు, మాజీ కార్పొరేటర్ బాబురావు, అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, జనరల్ సెక్రటరీ వెంకటేష్ చౌదరి, నాయకులు, మహిళామణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ బోర్డు తొలగించిన వారిపై చర్యలు తప్పవు

జూబ్లీహిల్స్ 26 అక్టోబర్ (వాయిస్ టుడే): బోరబండ సైడ్ 3 గుల్శని మజీద్ సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిలో బోర్డు తొలగించిన గుర్తు తెలియని వ్యక్తులు...ఖైరతాబాద్ ఎమ్మార్వో నయీముద్దీన్ ఆదేశాల మేరకు తొలగించిన బోర్డును మరల ప్రభుత్వ భూమిలో పెట్టడం జరిగింది. రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో ఎవరైనా సరే బోర్డు తీస్తే వారిపై కఠినంగా చర్యలు ఉంటాయని రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ తెలిపారు.

## అభివృద్ధి పేరిట అవాస్తవతో ప్రజలను మభ్యపెడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్



కూకట్‌పల్లి, అక్టోబర్ 26(వాయిస్ టుడే): కూకట్‌పల్లిలో నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో వేలాది కోట్లతో అభివృద్ధి చేశానంటూ గొప్పలు చెప్పుకుంటున్న ఎమ్మెల్యే కృష్ణారావు ఏమేరకు అభివృద్ధి జరిగిదో ప్రజలే చెప్పుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఎద్దేవాచేశారు. బాలానగర్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే లేనిది ఉన్నట్లు, ఉన్నది లేనట్లు స్థానిక ఎమ్మెల్యే ప్రజలను భ్రమలో ముంచుతున్నారని బండి రమేష్ అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలి కొదిలేసిందన్న కృష్ణారావు చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా గత10 సంవత్సరాలు అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గంలో 95 శాతం పనులు పూర్తి చేశామని, ఎన్నికల సందర్భంగా పేర్కొన్న కృష్ణారావు మళ్లీ నేడు పెండింగ్ పనులను పూర్తికి కృషి చేస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎన్నికల ముందు ఎమ్మెల్యే కృష్ణారావు చెప్పినట్టు 95 శాతం పనులు పూర్తి చేస్తే నియోజకవర్గంలో ఇంకా చేయటానికి ఏం మిగిలిందని, అయినప్పటికీ పదేపదే కృష్ణారావు నేను అభివృద్ధి చేస్తున్నానంటూ గొప్పలు చెప్పుకోవడాన్ని బండి రమేష్ ఎద్దేవా చేశారు. గత టుఆర్ఎస్ ప్రభుత్వంలో అధికార పార్టీ ఎమ్మెల్యే ఉండి 10 ఏళ్లలో చేయని పనులను, సగం వదిలేసిన పనులను రేవంత్ రెడ్డి హయాంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని బండి రమేష్ పేర్కొన్నారు. తన అసమర్థ నిర్వాకాన్ని ఎమ్మెల్యే కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వంపై వేయాలని చూస్తున్నట్లు ఉందన్నారు. నియోజకవర్గంలో చేయాల్సిన పనులన్నీ పూర్తయ్యాయని చెప్పే ఎమ్మెల్యే ఇంకా చేయాల్సినవి అభివృద్ధిని నియోజకవర్గ ప్రజలకు చెప్పాలన్నారు. బీఆర్ ఎస్ ప్రభుత్వంలో రెండు పర్యాయాలు శాసన సభ్యులుగా చేయని అభివృద్ధి ఈ తొమ్మిది నెలల్లో ఎమ్మెల్యేగా ఏం చేశారో చెప్పాలని బండి రమేష్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఆర్థిక భరోసా

### పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



శేరిలింగంపల్లిబీఅక్టోబర్ 26(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హఫీజ్ పేట్ కు చెందిన వహిద్ అలీ కు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.2,50 లక్షల యాబై వేల ఆర్థిక సహాయానికి సంబంధించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి అందచేశారు.ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతిగా పీఏసీ చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యాలకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని గాంధీ తెలిపారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకీ బాధితుడి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖాసీం, జుబేదా బేగం మరియు తదితరులు పాల్గొన్నారు.



## విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసి సాంకేతిక నైపుణ్యాలు

### టీపీసీసీ లేబర్ సెల్ సప్పిడి భాస్కర్

కూకట్‌పల్లి, అక్టోబర్ 26(వాయిస్ టుడే) తెలంగాణ విద్యా కమిషన్ సభ్యురాలిగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్బంగా కందాడి జ్యోత్స్నా శివారెడ్డికి టీపీసీసీ లేబర్ సెల్ తరపున సప్పిడి భాస్కర్ హార్దిక శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థుల సంక్షేమ%శీ% కోసం విద్యారంగాభివృద్ధి, నాణ్యమైన విద్యా వ్యవస్థ రూపొందించేందుకు, అంతర్జాతీయంగా విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులు, సవాళ్లను పరిగణలోకి తీసుకుని పాఠ్యంశాల అభివృద్ధి, పరీక్ష సంస్కరణలు, ప్రీప్రైమరీ విద్య, ఉన్నత విద్య, సాంకేతిక విద్య నుండి విశ్వ విద్యాలయాల వరకు విద్యా వ్యవస్థకు సంబందించిన అన్ని రంగాలకు పునాది నైపుణ్యాలు, విధానాలు, విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసి పుననిర్మాణానికి మార్గ దర్శకాలను నిర్దేశిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పాఠశాలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు, విధ్యా సంస్థలను తనిఖీ చేయడం రిజర్వేషన్లు, అడ్మిషన్స్, ఫీజులు, ఉన్నత విద్య ప్రవేశాలు, ర్యాగి%శీ%గ్ మరియు వేది%శీ%పుల పిర్యాదులపై పరిష్కారం, క్రమశిక్షణ చర్యలు, తెలుగు బాషా, సంస్కృతిని ప్రోత్సహించడం వంటివి, విద్యా కమిషన్, మరియు ప్రభుత్వం తరపున తెలంగాణలో విద్యార్థులందరికీ న్యాయం జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా టీపీసీసీ లేబర్ సెల్ అధ్యక్షులు కందాడి సుదర్శన్ రెడ్డి, ఎ. శ్రీధర్ గౌడ్, మహేష్, ఉన్నారు.



## మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ సమక్షంలో టీయూడబ్ల్యూజేలో చేరిన సీనియర్ జర్నలిస్టులు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 26(వాయిస్ టుడే): తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ సమక్షంలో శేరిలింగంపల్లికి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు టియుడబ్ల్యూజేలో చేరారు. టిఎస్ యుడబ్ల్యూజే శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కె. శ్రీనివాస్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి అశోక్ యాదవ్ లు మరికొందరు జర్నలిస్టులతో కలిసి టియుడబ్ల్యూజేలో చేరారు. నూతనంగా యూనియన్ లో చేరిన వారిని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్ లు కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే నిరంతరం కృషి చేస్తుందని అల్లం నారాయణ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విఠల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి పుట్ట వినయ్ కుమార్, జర్నలిస్టులు శశిధర్ శాస్త్రి, మహేష్ కుమార్ చారి పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పారెడ్డిని పరామర్శించిన శేరి సతీష్ రెడ్డి

కూకట్‌పల్లి, అక్టోబర్ 26(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పారెడ్డిని మోకాళ్ళ సర్జరీ చేయించుకున్న సందర్భంగా వారి ఇంటి వద్దకు వెళ్లి యోగ క్షేమాలు తెలుసుకుని పరామర్శించిన కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫణింద్ర, రాజేష్ గౌడ్, మొయిజ్ తదితరులు పాల్గొన్నారు.





## వర్గీకరణపై ప్రతిపక్ష మాల నేతలు నోరు విప్పాలి

### మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ డిమాండ్

హిమాయత్‌నగర్:- అక్టోబర్ 26 : (వాయిస్ టూ డే) కేంద్రం అడ్డ దారిలో సుప్రీం కోర్ట్ ద్వారా ఎబిసిడి వర్గీకరణ తీసుకొస్తే ప్రతిపక్ష పార్టీలలోని మాల నేతలు ఎందుకు మాట్లాడటం లేదని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ ప్రశ్నించారు. ఈ మేరకు శనివారం హైదర్ గూడ న్యూస్ సెంటర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లడుతూ చెన్నూర్ ఎమ్మెల్యే డా.గడ్డం వివేక్, మిగతా పార్టీల నేతలతో మాట్లాడి రాజకీయ ప్రతినిధులతో కలిసి ఒక ప్రయత్నం చేయాలనీ విజ్ఞప్తి చేశారు. అదే మాదిరిగా నాగర్ కర్నూల్ జిల్లాలో నేడు(ఆదివారం) జరగబోయే మాల ఉద్యోగస్తులు మాలలు నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనానికి వర్గీకరణ వాదులను పిలిచి పివి.రావు వారసునిగా నిజాయితీగా కేవలం మాల కులం కోసం అహర్నిశలు పోరాడుతున్న తనను రావద్దని ఒక రిటైర్ ఉద్యోగి చేప్పడం, వస్తే కొడతారని మాట్లాడటం అత్యంత శోచనీయం అన్నారు. పివి.రావు చెప్పినట్లు ఏ రాజకీయ పార్టీకి కొమ్ము కాయకుండా మాలలకు అన్యాయం చేస్తే ప్రశ్నిస్తున్న తనను అవమానించడం బెదిరించడం అవివేకం అన్నారు. కనుక ఆత్మీయ సభకు ముఖ్య అథితులుగా వెళుతున్న వివేక్, నాగరాజ్ లు త్యాగం చేస్తున్న వాళ్ళను గుర్తించాలన్నారు. అదేవిదంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వర్గీకరణను అడ్డుకోవడం కోసం అన్ని రాజకీయ పార్టీల్లో ఉన్న మాజీ నేతల ను కూడా ఏకం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. మాల కులం పేరుతో గతంలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీ మంత్రులుగా పదవులు పొందిన అన్ని రాజకీయ పార్టీల వాళ్ళు నోరు విప్పాలన్నారు. ఎస్సి వర్గీకరణ ను వ్యతిరేకంగా మాలల మీటింగ్ లకు రావాలని శ్రీకృష్ణ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ అధ్యక్షులు యేనమాల సుధాకర్, మలక్ పేట నాయకులు యాదయ్య, జానకి పాల్గొన్నారు.



## గత ప్రభుత్వంలో అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన నూతన ఎక్సైజ్ స్టేషన్లను పునః పరిశీలించాలి

### బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

హిమాయత్ నగర్ : అక్టోబర్ 26 ( వాయిస్ టుడే ) గత ప్రభుత్వంలో అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన నూతన ఎక్సైజ్ స్టేషన్లను పునః పరిశీలించాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. అనంతరం హైదర్ గూడలోని ఎన్ఎస్ఎస్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా రాచాల మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కొంతమంది సంఘ నాయకుల దురాలోచన మేరకు కొంతమంది అధికారుల పోస్టింగుల గురించి ఎలాంటి శాస్త్రీయతను పాటించకుండా అడ్డగోలుగా గ్రేటర్ హైదరాబాద్ లోని బాలానగర్, కుత్బుల్లాపూర్ మల్కాజ్ గిరి, ఉప్పల్, ఘట్ కేసర్, సరూర్ నగర్ ,హయత్ నగర్, శంషాబాద్, లింగంపల్లి, పటాన్ చెరు, సికింద్రాబాద్, ముషీరాబాద్, అమీర్ పేట్, హనుమకొండ ఎక్సైజ్ స్టేషన్లను రెండుగా విభజించారని ఆరోపించారు. కొత్త స్టేషన్ల ఏర్పాటులో శాస్త్రీయత లోపించిందని, ఆ స్టేషన్ల పరిధిలో నేరాల సంఖ్య గాని భౌగోళిక విస్తీర్ణంను గాని పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా విభజించారన్నారు. చాలా తక్కువ నేరాల సంఖ్య కలిగిన స్టేషన్లను(ఉదాహరణ ఉప్పల్) రెండుగా విభజించి అత్యంత ఎక్కువ నేరాల సంఖ్య కలిగిన దూల్ పేట్ లాంటి స్టేషన్లను విభజించలేదని, తక్కువ విస్తీర్ణం కలిగిన ఉప్పల్, మల్కాజ్ గిరి లాంటి స్టేషన్లను విభజించి ఎనిమిది మండలాలతో ఉన్నటువంటి మెదక్ లాంటి స్టేషన్లను ఎందుకు విభజించలేదని ప్రశ్నించారు.




## స్కూలు విద్యార్థులతో ఓపన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించిన ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు

కంటోన్మెంట్, అక్టోబర్ 26 వాయిస్ టుడే (ప్రతినిధి): హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సి వి ఆనంద్ సూచనల మేరకు ట్రాఫిక్ కమిషనర్ విశ్వప్రసాద్ మరియు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ వన్ రాహుల్ హెగ్డే ఈరోజు పోలీస్ సంస్కరణ వారోత్సవాలు భాగంగా తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగముగా స్కూల్ పిల్లలకు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది వాడే పరికరాల గురించి మరియు సిగ్నల్స్ గురించి రోడ్డు దాటేటప్పుడు పాటించవలసిన నియమాల గురించి ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలని వివరించడం జరిగింది. అలాగే పిల్లలు కూడా చిన్నతనం నుండి ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన కలిగి ప్రాణాలను కాపాడుకుంటారని వివరముగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి.శంకర్ రాజు మరియు ఎల్ మధు బాబు, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తిరుమలగిరి మరియు ఏఎస్ఐ రమేష్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు సూచనలు ఇవ్వడం జరిగింది.

వాయిస్ టుడే

హైదరాబాద్
ఆదివారం, 27 అక్టోబరు 2024



## భవన నిర్మాణ కార్మికుడికి నష్టపరిహారం ఇప్పించి బాసటగా నిలిచారు

### బీఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

కూకట్‌పల్లి, అక్టోబర్ 26(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని షాపూర్ నగర్ లో, భవన నిర్మాణదారుడు జమీన్ దగ్గర గత కొన్ని నెలల నుంచి భవన నిర్మాణ పనులు చేస్తున్న మనీ అనే భవన భవన నిర్మాణ కార్మికుడు, ఓనర్ జమీన్, మనకు రావలసిన ఒక్క నెల వేతనం రావాల్సి ఉండగా ఓనర్ జమీన్ వేతనం ఇవ్వకుండా మనీ మేస్త్రి కార్మికుడిని చాలా దురుసుగా వ్యవహరిస్తూ బెదిరించి పంపించేవారని తెలిపారు. కార్మికులకు ఏం చేయాలో అర్థం కాక వాళ్లకు తెలిసిన సన్నిహితుల ద్వారా రవిసింగ్ అనే కార్మిక నాయకుడు ఆపదలో ఉండే కార్మికులకు అండగా ఉంటూ న్యాయం చేస్తాడని తెలుసుకుని రవిసింగ్ కార్యాలయం దగ్గరికి వెళ్లి భవన నిర్మాణ కార్మికునికి జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన భవన నిర్మాణదారుడు జమీన్ తో మాట్లాడి మనీకి రావాల్సిన ఒక్క నెల వేతనం మొత్తం ఇప్పించారు. మనీ మేస్త్రి భవన నిర్మాణ కార్మికుడు మాట్లాడుతూ ఆపదలో ఉన్న నన్ను, మా కుటుంబాన్ని ఆదుకున్న కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కు కృతజ్ఞతలు తెలిపారు.



## బాడీ బిల్డర్ నేషనల్‌లో బ్రౌన్సు మిడిల్ సాధించిన శ్రీనివాస్

జూబ్లీహిల్స్ 26 అక్టోబర్( వాయిస్ టుడే) బోరబండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ డిప్యూటీ మేయర్ బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ గారి చేతుల మీదగా బాడీ బిల్డర్ నేషనల్ లో మూడో ర్యాంక్ సాధించి బ్రౌన్సు మిడిల్ అందుకున్న శ్రీనివాస్ ను సత్కరించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. 25 అక్టోబర్ రోజు శంషాబాద్ లో జరిగిన నరేష్ సూర్య క్లాసిక్ కాంపిటీషన్లో పాల్గొన్న శ్రీనివాస్ మూడో ర్యాంకు వచ్చినందున వారికి షీల్డ్ మరియు మెడల్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తలారి అనిల్. జీవన్ నాయక్ .జాన్.ఆనంద్ . యూసఫ్ ఇతరులు పాల్గొన్నారు.




## పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు నిరసన

తొర్రూరు, అక్టోబర్ 26 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు ఎండి అమీర్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా తొర్రూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు విద్యార్థులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నరసింహ మహేష్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో ఇళ్ల నిర్మాణానికి పూర్తి సహకారం

**పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ హామీ**

**జర్నలిస్టు ఇళ్ల నిర్మాణం కోసం మరో 1 ఎకరా స్థలం మంజూరీకి ప్రయత్నం!?**

**శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గాంధీని కలిసిన జర్నలిస్టులు**



శేరిలింగంపల్లి, అక్టోబర్ 26(వాయిస్ టుడే): తెలంగాణ పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని శనివారం శేరిలింగంపల్లి మండల జర్నలిస్టులు కలిశారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ (టీయు డబ్ల్యు జే) ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి జర్నలిస్టు నాయకులతో కలిసి ఎమ్మెల్యేను కలిసి తమ ఇళ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే గాంధీ సహకారంతో గతంలో చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో కేటాయించిన 1 ఎకరం స్థలంలో జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని, అదే స్థలం పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లో మరో 1ఎకర స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం మంజూరీ చేసే విధంగా ఎమ్మెల్యే గాంధీ చొరవ తీసుకోవాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి ఫైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో సమావేశమై ఇళ్ల నిర్మాణంపై చర్చించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ దశాబ్దాలుగా శేరిలింగంపల్లిలో జర్నలిస్టులుగా పనిచేస్తూ సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల కోసం ఎమ్మెల్యే గాంధీ సహకారంతో చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో 1 ఎకరం భూమిని ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. జర్నలిస్టులకు కేటాయించిన భూమిలో ఎమ్మెల్యే గాంధీ చేతుల మీదుగా గతంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని, భూమి కేటాయింపులో ముందుండి మంజూరు చేయించిన ఎమ్మెల్యే గాంధీ ఇళ్ల నిర్మాణంలో సైతం సహకరించాలని కోరారు. శేరిలింగంపల్లిలో జర్నలిస్టుల సంఖ్య ఎక్కువగా ఉన్న కారణంగా పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లో ఉన్న మరో 1 ఎకరా స్థలాన్ని మంజూరు చేయించే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు చందానగర్ లో కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం కోసం తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సుముఖంగా ఉన్నారని తెలిపారు. చందానగర్ సర్వే నెంబర్ 152లో 1 ఎకరా స్థలం మంజూరు కోసం తాను గతంలో హామీ ఇచ్చానని, జర్నలిస్టుల హౌసింగ్ కోసం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. శేరిలింగంపల్లి మండల జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు తాను జర్నలిస్టులకు అండగా ఉంటానని, సమిష్టి కృషితో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకుందామని అన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జర్నలిస్టు నాయకులు జగన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, అశోక్, వినయ్ కుమార్, బేగ్, కిషోర్ లతో పాటు శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, మండల పరిధిలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మైత్రి అసోసియేషన్ సేవలు మరింత విస్తరించాలి

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొర్రూరు, అక్టోబర్ 26 వాయిస్ టుడే : మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ సేవలు మరింత విస్తరించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.డివిజన్ కేంద్రంలోని మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైత్రి భవన నిర్మాణానికి టియుఎఫ్ఐడిసి నుండి రూ. 20 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. భవన నిర్మాణానికి ఇంకా కావాల్సిన నిధులు కేటాయిస్తామన్నారు.మైత్రి ఆధ్వర్యంలో చేసిన సేవలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గడల శ్రీనివాస్,వ్యవస్థాపక అధ్యక్షుడు జీనుగ విప్లవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లి కృపాల్,కోశాధికారి వి.సురేష్,గౌరవ సలహాదారులు తీగల కృష్ణారెడ్డి,కుర్ర శ్రీనివాస్,కె. సంపత్ రెడ్డి, వ్యవస్థాపక సభ్యులు సోమ రాజశేఖర్,గజ్జల ఉపేంద్ర చారి, దొంగరి శంకర్, కృపాకర్ రాజు, కేశెట్టి ప్రవీణ్, దేవేందర్, తుమ్మల మల్లేశం, జనార్దన్, అక్కిర శంకర్, శివకుమార్,యాదవ రెడ్డి, పులిగుజ్జ రవి, కాంగ్రెస్ నాయకులు హమ్యా నాయక్, విజయపాల్ రెడ్డి, వెంకటనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల హక్కులను కాపాడుతాం



వాయిస్ టుడే తొర్రూరు అక్టోబర్ 26: విద్యుత్ కార్మికుల హక్కుల సాధనకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని ఐఎన్ టియుసి టిఎస్ ఈఈ -327 డివిజన్ అధ్యక్షులు ఎస్కే పాషా, ప్రధాన కార్యదర్శి కె . వీర సోములు అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలో ఐఎన్ టీ యూ సీ (టిఎస్ ఈఈ -327) యూనియన్ వార్షికోత్సవం నిర్వహించారు. 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ కార్మికులకు అండగా ఐఎన్టియుసి ఉంటుందని అన్నారు. ఎన్పీడీసీఎల్ పరిధిలో అన్ మ్యాన్డ్ కార్మికులకు న్యాయం జరిగేంత వరకు సంఘం అండగా నిలుస్తుందన్నారు. వారికి నైపుణ్యం ఆధారంగా వేతనాలు మంజూరు చేయించడంలో సంఘం పాత్ర ఎనలేనిదన్నారు. ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారానికై సంస్థ ఉన్నత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. సంఘ కార్యక్రమాలకు ఆకర్షితులై అనేక సంఘాల నాయకులు ఐఎన్టీయూసీలో చేరుతున్నారని తెలిపారు. విద్యుత్ కార్మికుల సంక్షేమమే ఎజెండాగా టీస్ ఈ ఈ-327 పనిచేస్తుందన్నారు.

ఐ ఎన్ టి యు సి సంఘ అధ్యక్షులు సంజీవరెడ్డి నాయకత్వంలో విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించుకుంటామన్నారు. కార్యక్రమంలో డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పసుపులేటి మధు, నాయకులు యాకూబ్, ధరావత్ సికిందర్, నాగరాజు, సునీల్, రవికుమార్, బోజాలు, నరసయ్య, జహంగీర్, ఖాజాబీ సంధ్య తదితరులు పాల్గొన్నారు.



## పేదలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి

వాయిస్ టుడే తొర్రూరు అక్టోబర్ 26: రాష్ట్రంలో ఉన్న పేదలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందచేశారు.పాలకుర్తి నియోజకవర్గంలోని పెద్దవంగర, తొర్రూరు,తొర్రూరు పట్టణంలోని అనారోగ్యానికి గురైన వివిధ గ్రామాలకు చెందిన 60 మంది బాధితులకు మంజురైన రూ.18 లక్షల 14 వేల రూపాయల చెక్కులను అందచేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులకు, పేదలను ఆదుకోవడం కోసం సిఎం రేవంత్ రెడ్డి లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని,ప్రజా సంక్షేమం కోసం.. ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ఆకర్షణ పథకాలను రూపకల్పన చేసిన సిఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బంగారు తెలంగాణ నిర్మాణమే ముందుకు సాగుతున్నారని అన్నారు.సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సిఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ నర్కూటి గజానంద్, నాయకులు తూనం శ్రావణ్ కుమార్,బిక్షం గౌడ్,మనోహర్, నరసింహులు, అమర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నరకాసుర వధ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి కొండ సురేఖ

**కార్యక్రమనికి రావాలని మంత్రినీ కలసిన ఉత్సవ కమిటీ సభ్యులు**




వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 26: ఈ నెల 30 న ఉర్సు గుట్ట వద్ద జరుగు నరకాసురవద కార్యక్రమనికి రావలిసినది గా ఉత్సవ కమిటీ కన్వీనర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో శనివారం నాడు మంత్రి కొండ సురేఖను రామ్ నగర్ లోని ఆమె నివాసం లో కలసి కమిటీ సభ్యులు కోరడమైనది. ఈ సందర్బంగా నరకాసుర వధ కార్యక్రమని కీ సంబందించిన పోస్టర్ ను మంత్రి చేతులపై కమిటీ సభ్యులు ఆవిష్కరించినారు. ఈ సందర్బంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ పురాణంలో జరిగిన సంఘటనలు నేటి తరానికి తెలియజేయడానికి ఇటువంటి ఉత్సవాలు అవసరమని ఆమె అన్నారు పురాణాల ఆధారముగా చెడు పై మంచి చేసే యుద్దాన్ని నరకాసుర వద గా మంత్రి కొండ సురేఖ అభివర్ణించినరు. ఈ కార్యక్రమన్ని తిలకించడానికి జిల్లా ప్రజలు, నగర ప్రజలందరూ అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమం ను విజయవంతం చేయాలనీ మంత్రి సురేఖ కోరారు. ఈ కార్యక్రమంలో నరకాసుర వధ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి శతపతి శ్యామలరావు, సహాయ కార్యదర్శి ఆవునూరి రామ్మూర్తి, ప్రచార కార్యదర్శి మరుపల్ల గౌతమ్, ఆర్గనైజర్ దూడ కొమురెల్లి, మిర్యాల ఆదిత్య, కుండే రాజు, తౌటం నరసింహ, తదితరులు వున్నారు.

# నిబంధనలు పాటించని ఆస్పత్రులు సీజ్ మరియు చట్టరీత్య చర్యలు

**డాక్టర్ వెంకటరమణ**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్**




వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 26: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. వెంకటరమణ తన సిబ్బందితో కలిసి శివనగర్ లోని హెల్త్ లైన్ డయాగ్నొస్టిక్ సెంటర్ మరియు ఫోర్ట్ వరంగల్ లో ఆర్ఎంపి క్లినిక్ ను తనిఖీ చేసి సీజ్ చేయడం జరిగినది వీరు ఎటువంటి అర్హత లేకుండా రిజిస్ట్రేషన్ లేకుండా నిర్వహిస్తున్నందుకు వీరిపైన చట్టప్రకారం చర్యలు ఉంటాయని తెలిపినారు. ప్రైవేట్ హాస్పిటల్స్ ,క్లినిక్ లు, పోలి క్లినిక్ లు నడిపే వారు తప్పనిసరిగా నియమనిబంధనలు పాటించాలని అన్నారు. జిల్లాలో అన్ని క్లినిక్ లు , పోలీ క్లినిక్లు , ల్యాబులు హాస్పిటల్స్ ,వెల్నెస్ సెంటర్లు, ఫీజియో థెరఫీ సెంటర్లు, కంటి దవాఖానలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనీ, అలాగే ఆయుర్వేద, యునాని, హోమియో, సిద్ధ, యోగ, నేచురోపతి వంటి అన్ని దావఖానలు కూడా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని లేనిచో పెనాలిటీ వేసి సీజ్ చేస్తామని తెలిపినారు. అటువంటి క్లినిక్ లు 2024 హాస్పిటల్స్ పై చట్టప్రకారం చర్యలు తీసుకోబడునని అయన తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయిలోని ప్రత్యేక బృందాలు ప్రతి క్లినిక్, దయాగ్నొస్టిక్ సెంటర్ హాస్పిటల్స్ ఆయుష్ సెంటర్లను కూడా తనికీ చేసి నిబంధనల ప్రకారం లేని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకొంటామని తెలిపారు. ఆర్ఎంపీలు పీఎంపీలు పేరుకు ముందు డాక్టర్ అని రాసుకోకుడదని వారి కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలనీ ఇంజెక్షన్లు, సెలైన్ లు పెట్టరాదని అల్లోపతీ వైద్యం చేయరాదని వారి దగ్గర మందుల నిల్వ ఉంచుకోరాదని అయన తెలిపారు.

విదేశాలలో వైద్య విద్య అభ్యసించిన డాక్టర్లు తప్పనిసరిగా FMGE టెస్టులో ఉతీర్ణులై, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకొని తర్వాతనే హాస్పిటల్స్ లో వైద్యము చేయాలని తెలిపారు. ప్రతి వైద్యుడు తప్పనిసరిగా ప్రిస్క్రిప్షన్ లెజబుల్ గా మాత్రమే రాయాలని అన్నారు. ప్రతి క్లినిక్, పోలీక్లినిక్, నర్సింగ్ హోమ్ హాస్పిటల్ ఆయుష్ క్లినికల్, పోలీ క్లినిక్ ఆసుపత్రుల వారు వారి వారి సెంటర్లలో వసూలు చేయి ఫీజుల వివరములు తప్పనిసరిగా తెలుగు, ఇంగ్లీష్ భాషలో రిసెప్షన్ నందు బోర్డులు ఏర్పాటు చేయాలనీ, ఆ ప్రకారమే రోగుల నుండి చార్జీలు వసూలు చేయాలనీ, అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పరిశుభ్రత, సౌకర్యాలు అందించే విషయంలో ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని వారి, ఇనిస్టూట్ లో పని చేసే వైద్యులు వారి రిజిస్ట్రేషన్ నంబర్లు, వారి వారి విద్యార్హతలు కూడా రిసెప్షన్ వద్ద ప్రదర్శించాలని కోరారు. ప్రతి హాస్పిటల్ , నర్సింగ్ హోమ్ వారు నిర్ణయించుకున్న రేట్స్ (రాక్ రేట్లను) ప్రతి సంవత్సరం జూన్ నెల మొదటివారంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో అందచేయాలని లేనిచో కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

సి-సెక్షన్ కాన్పుల శాతం ఎక్కువగా ఉంటుంది అనవసరంగా ఇండికేషన్ లేకుండా సి-సెక్షన్ కాన్పులు చేస్తే అట్టి డాక్టర్లపై చర్యలతో పాటు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కు రాసి సదరు వైద్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అయిన తెలిపారు. ఎం టి పి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు మాత్రమే నిబంధనలకు లోబడి ఇద్దరు డాక్టర్ల సమక్షలో అబార్షన్ చేయాలనీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు లేకుండా అర్హత లేని డాక్టర్లు అబార్షన్ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అయన హెచ్చరించారు. వచ్చిన జబ్బుల గురుంచి పేషెంట్లకు తప్పనిసరిగా వారికీ అర్ధమయ్యే భాషలో వివరించాలని, జబ్బుకు అయ్యే ఖర్చులని కూడా ముందుగానే వివరించాలని, రోగుల హక్కులు, బాధ్యతలు ప్రతి ఆస్పత్రి లో తెలిపే విదంగా బోర్డులను ఏర్పాటు చేయాలనీ అన్నారు. మలేరియా డెంగ్యూ టీబీ, ఎయిడ్స్ వంటి వ్యాధులు సోకిన వారి వివరములు ప్రతినెలా జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు తెలపాలని కోరారు.

జిల్లాలో తనికీ బృందాలు నిరంతరం క్లినిక్ లు, హాస్పిటల్స్ , తనికీ చేస్తుంటాయని, తనికీ అధికారులు అడిగిన వెంటనే అన్ని రకాల అనుమతులకు సంబందించిన సర్టిఫికెట్లు, సిబ్బంది వివరములు ధరల పట్టికలు చూపించవలెనని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటరమణ ,డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ,ఎస్ ఓ విజయలక్ష్మి, ఎల్ డి కంప్యూటర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

### సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 26: రైతులకు నాణ్యమైన విద్యుత్ ను అందించడమే సెస్ లక్ష్యమని సెస్ డైరెక్టర్ కోటపల్లి సుధాకర్ పేర్కొన్నారు.రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు నర్సింగపూర్ లో 63 కేవి సమర్థ్యం గల నూతన ట్రాన్స్ ఫార్మర్ శనివారం ఏర్పాటు చేయగా సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కొట్టపల్లి సుధాకర్ మాట్లాడుతూ నర్సింగాపూర్ గ్రామంలో గతం లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ అధికంగా లోడ్ ఉన్నందున రైతులు ఇబ్బంది పడుతున్నారని తన దృష్టికి సెస్ ఏఈ దృష్టికి రాగానే అదనంగా 63 కె వి ఏ సామర్థ్యం గల ట్రాన్స్ఫార్మర్ ను మంజూరు చేయించినట్లు తెలిపారు. ఇందుకు అధికారులు క్షేత్ర స్థాయిలో పనులు పూర్తి చేసి 15 మంది రైతులకు ఎటువంటి ఇబ్బందీ కలగకుండా నాణ్యమైన విద్యుత్ అందించాలని ఈరోజు ట్రాన్స్ఫార్మర్ నీ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ ఏ ఈ ప్రశాంత్ , నర్సింగ పూర్ గ్రామ ప్రతి నిధులు j. సంపత్ రావు , D. రమేష్ , సెస్ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గంగులను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కవ్వంపల్లి

కరీంనగర్ అక్టోబర్ 26(వాయిస్ టుడే)మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ను నేడు ఆయన నివాసంలో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి పరామర్శించడం జరిగింది. ఇటీవల పరమపదించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తల్లి చిత్రపటానికి నేతలు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించి, అనంతరం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ నేతలు డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మదుపు మోహన్, ఇన్నారెడ్డి, గడ్డం శ్రీరామ్, బొమ్మ ఈశ్వర్ గౌడ్, బోనాల మురళి మనోహర్, గంపల శ్రీనివాస్ నాకు, సలీముద్దీన్, దీకొండ శేఖర్ తదితరులు ఉన్నారు.





## తహశీల్దర్‌ను కలిసిన రెడ్డి సంఘం నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 26: బోయినపల్లి మండల నూతన తహసిల్దార్గా బాధ్యతలు తీసుకున్న కాలే నారాయణరెడ్డిని తడగొండ గ్రామ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం గ్రామ అధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడి శేఖర్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ గుడి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్,అమిదల లక్ష్మారెడ్డి, గోగురి చంద్రారెడ్డి,గుడి మల్ల రెడ్డి, వంచ వీర రెడ్డి,గోగురి తిరుపతి రెడ్డి, వంచ కనక రెడ్డి,గోగురి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను సన్మానించిన పొనగంటి మల్లయ్య

జమ్మికుంట అక్టోబర్ 26 (వాయిస్ టుడే): పట్టణంలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కాపు సంక్షేమ సంఘం ఘన సన్మానం చేశారు. వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత జమ్మికుంటకు తొలిసారి ఓ ప్రైవేటు ఫంక్షన్ కు హాజరు కాగా మున్నూరు కాపు సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర కార్యదర్శి పొనగంటి మల్లయ్య ఆధ్వర్యంలో శనివారం జమ్మికుంట మండల కేంద్రంలో శాలువా తో ఘనంగా సన్మానించారు. మున్నూరు కాపు సంఘం వర్ధిల్లాలని, ఆది శ్రీనివాస్ నాయకత్వం వర్ధిల్లాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఏబూషి శ్రీనివాస్, కౌన్సిలర్లు పొనగంటి రామ్మూర్తి, మేడిపల్లి రవీందర్, పొనగంటి సారంగం, ధర్మారం సింగిల్ విండో వైస్ చైర్మన్ మేడిపల్లి మొగిలి, నాయకులు ఆకుల నారాయణ ,కామిశెట్టి మల్లయ్య, పొనగంటి రవీందర్, పొనగంటి విష్ణు, మధు, రమేష్ ,మర్రి తిరుపతి, ఉపేందర్ ,సతీష్, సురేష్, కుమార్, ఏ బూసి సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు ఎదుర్కొనే సమస్యల పట్ల అవగాహన కల్పించాలి

**రీసెర్చ్ లకు అధిక నిధులు కేటాయించే విధంగా కృషి చేస్తా**

**మహిళలు ఆరోగ్యంగా, బలంగా ఉన్నప్పుడే నిజమైన సాధికారత**

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య..**

హనుమకొండ జిల్లా, అక్టోబర్ 26 (వాయిస్ టుడే): గైనకాలజిస్ట్ లు ప్రధానంగా మహిళలు కాబట్టి మహిళల మానసిక, ఆరోగ్య విషయాల పట్ల జాగ్రత్త వహించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ హాల్ లో జరిగిన తెలంగాణ చాప్టర్ ఆఫ్ అబస్టేట్రిక్స్ మరియు గైనకాలజీ 7వ వార్షిక రాష్ట్ర సదస్సులో ముఖ్య అతిథిగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొని జ్యోతి ప్రజ్వల చేశారు. వరంగల్ వేదికగా జరిగిన ఈ వార్షిక రాష్ట్ర సదస్సుకు వివిధ రాష్ట్రాల నుండి సుమారు 2వేల మంది గైనకాలజిస్టులు హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ..

మహిళలకు వివిధ దశలలో వచ్చే అనారోగ్య సమస్యలను వారికి అర్థమయ్యే విధంగా వివరించాలని అన్నారు. కౌమార దశ నుండి గర్భిణీలు, మోనోపాజ్, క్యాన్సర్, వయో వృద్దులు ఎదుర్కొనే సమస్యల పట్ల అవగాహన కల్పించాలని ఎంపీ కోరారు. రక్తహీనత, పౌష్టిక ఆహార లోపం వంటి వాటితో పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు చేయాలని అన్నారు. కోవిడ్ తర్వాత డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలతో సతమతమవుతున్నారు కావున మానసిక సమస్యలు, మెంటల్ హెల్త్ పై కూడా దృష్టి సారించాలని వివరించారు. రానున్న రోజులలో కేంద్ర ప్రభుత్వం నుండి రీసెర్చ్ మరియు పరిశోధనలు చేయడానికి అధిక నిధులు కేటాయించే విధంగా కృషి చేస్తానని ఎంపీ అన్నారు. ఆధునిక శస్త్ర చికిత్సలు, వ్యాధులపై పరిశోధనలు జరిపే విధంగా కూడా తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. మహిళా సాధికారత అంటే కేవలం ఆర్థికంగానే కాకుండా ఆరోగ్యంగా, బలంగా ఉన్నప్పుడే నిజమైన సాధికారత సాధించినట్లు అవుతుందని తెలిపారు. ఇంత మంచి సమావేశాన్ని వరంగల్ వేదికగా నిర్వహించినందుకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాళోజి హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కర్ణాకర్ రెడ్డి, డాక్టర్ శాంత కుమారి, డాక్టర్ జామున దేవి, డాక్టర్ నరసింహ రెడ్డి, డాక్టర్ సంధ్యా రాణి, డాక్టర్ మధు చంద్ర, ఇతర గైనకాలజిస్ట్ లు పాల్గొన్నారు.



## వరంగల్ మార్కెట్‌లో శరత్ ఐ హాస్పిటల్ ఉచిత పరీక్షలు

### పాల్గొన్న కార్పొరేటర్ చింతకుల అనిల్ కుమార్

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 26: గ్రేటర్ వరంగల్ 27, వ డివిజన్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ లో శరత్ ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో శనివారం నాడు ఉచిత కంటి పరీక్షల కార్యక్రమన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మార్కెట్ కు సంబందించిన అధికారులు, హమాలీ కార్మికులు, మార్కెట్ సిబ్బంది హాజరై ఉచిత కంటి పరీక్షలు చేయించు కున్నారు. కార్యక్రమనికి ముఖ్య అతిది గా హాజరై న స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ తను కూడ కంటి పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ విధమైన సామాజిక సేవా కార్యక్రమంలో ప్రతి కార్పొరేట్ సంస్థలు పాలుపంచుకోవాలని, సామాజిక సేవ, సమాజ శ్రేయస్సుకు అభివృద్ధికి, దోహదపడాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన శరత్ ఐ హాస్పిటల్ యాజమాన్యానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### సింగిల్ విండో చైర్మన్ తీపి రెడ్డి కిషన్ రెడ్డి

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 26: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కోరెం సొసైటి పరిధిలో గల దుంద్రపల్లి, మల్కాపూర్ మరియు కోరెం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కోరెం సింగిల్ విండో ఛైర్మన్ తీపిరెడ్డి కిషన్ రెడ్డి ప్రారంభించారు .ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు మధ్య దళారులకు ధాన్యం అమ్ముకోకుండా సొసైటీ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే అమ్ముకొని మద్దతు ధరను పొందగలరనీ రైతులను కోరారు.కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కొరకు అన్ని రకాల సదుపాయాలను అందుబాటులో ఉంచడం జరిగిందనీ ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ 2320 కామన్ 2300 రూపాయలు సన్నరకాల వరి ధాన్యానీ కి 500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు.ఇట్టి అవకాశాన్ని రైతులు అందరు సద్వినియోగం చేసుకోగలరనీ కోరారు.ఈ కార్యక్రమం లో సింగిల్ విండో డైరెక్టర్లు పెండ్యాల కృష్ణారెడ్డి ,అనుపట్ల తిరుపతిరెడ్డి ,లక్ష్మారెడ్డి, పులి హనుమండ్లు,డబ్బు రాధా వెంకటరెడ్డి ,మొగిలిపాలెం నరసయ్య, ఏఎంసి డైరెక్టర్లు ఎండి బాబు రోమల అజయ్ ,ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు











## పోలీస్ స్టేషన్ సందర్శించిన రికార్డులను పరిశీలించిన ఏసీపీ శ్రీనివాస్ జి

ఇల్లందకుంట అక్టోబర్ 26 (వాయిస్ టుడే): ఇల్లందకుంట మండలంలోని పోలీస్ స్టేషన్ ను హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి సందర్శించి రికార్డులను పరిశీలించారు. మొదట స్టేషన్కు వచ్చిన ఏసీపీ శ్రీనివాస్ నీ సిఐ కిషోర్, ఎస్ఐ రాజకుమార్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు,అనంతరం ఎసిపి శ్రీనివాస్ జి మాట్లాడుతూ స్థానిక పోలీస్ స్టేషన్ లోని కేసులను త్వరితగటిన పరిష్కరించాలని ప్రజలకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా మాట్లాడాలని 100కు డయల్ చేసిన వెంటనే స్పందించాలని దొంగతనాలు జరగకుండా చూడాలని విధిగా ప్రతి గ్రామాన్ని సందర్శించి అపరిచితులపైట్ల ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని స్టేషన్ అధికారి ఎస్సై రాజ్ కుమార్ ను కోరారు. ఏసీపీ శ్రీనివాస్ జి వెంట జమ్మికుంట రూరల్ సీఐ కోరే కిషోర్. ఉన్నారు అక్రమ ఇసుక తరలించకుండా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎస్సైని, పోలీసు సిబ్బందిని కోరారు.

## పేకాట రాయుల్ల భరతం పట్టిన హుజురాబాద్ పోలీస్

హుజురాబాద్ అక్టోబర్ 26 (వాయిస్ టుడే): హుజురాబాద్ మండల పరిధిలో గల రంగాపూర్ గ్రామము లో పేకాట స్థావరాల పైన పోలీసులు దాడులు చేసినట్లు హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ తెలిపారు. పేకాడుతున్నరని సమాచారం రాగా హుజురాబాద్ ఎస్సై యూనస్ అహ్మద్ అలీ సిబ్బంది కలిసి అట్టి పేకాట ఆడుతున్న స్థావరం వద్దకు వెళ్లగా పేకాట ఆడుతున్న 9 మందిలో ఐదుగురు పారిపోగా నలుగురిని పట్టుకొని వారి దగ్గర నుండి 11,280 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. హుజురాబాద్ మండల పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

## రక్త కణాలు తగ్గి యువకుడు మృతి



వాయిస్ టుడే ప్రతినిధి వేములవాడ అక్టోబర్ 26: వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో ఆడ్డిక శ్రీనివాస్ (39) అనే వ్యక్తి రక్త కణాలు తగ్గి మృతి చెందాడు. ఇతనికి భార్య పేద కుటుంబం కావడంతో సరైన వైద్యం అందక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత 15 రోజులుగా విపరీతమైన జ్వరం రావడంతో కరీంనగర్ లోని ఆసుపత్రిలో చికిత్స కోసం వెళ్లి రక్తకణాలు కొంత వరకు పెరగడంతో మళ్లీ ఇంటికి తీసుకువచ్చారు. హాస్పిటల్ ఖర్చులు ఎక్కువ కావడం వల్ల ఆరోగ్య పరిస్థితి పూర్తిగా తగ్గకముందే ఇంటికి తీసుకురావడం వల్ల రక్త కణాలు పూర్తిగా తక్కువ కాగానే మళ్లీ కరీంనగర్లో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. చికిత్స పొందుతూ నిన్న రాత్రి మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రక్తదాత సాగర్ల నరేందర్‌కు ప్రశంస

### 36 సార్లు రక్తదానం చేసి పలువురికి ఆదర్శం



వాయిస్ టుడే ప్రతినిధి వేములవాడ, అక్టోబర్ 26: వేములవాడ రూరల్ మండలం పొచెట్టిపల్లి గ్రామానికి చెందిన సాగర్ల నరేందర్ 36 సార్లు రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా నాకో, ఎన్బిటీసీ బ్లడ్ ఆర్గనైజేషన్ బ్లడ్ డొనేట్ సంస్థ వారు సాగర్ల నరేందర్ ను గుర్తించి, కరీంనగర్ పట్టణంలోని సివిల్ ఆసుపత్రి ద్వారా నిర్వహించే బ్లడ్ కేంద్రం ద్వారా ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయడానికి ముందుకు వస్తున్న సాగర్ నరేందర్ ను పొచెట్టిపల్లి గ్రామ ప్రజలతో పాటు రక్తగ్రహీతలు అభినందించారు.

## మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

రామకృష్ణాపూర్ అక్టోబర్ 26 (వాయిస్ టుడే) క్యాతనపల్లి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం చైర్ పర్సన్ జంగం కళ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో (9) అంశాలతో కూడిన ఎజెండాను కమిషనర్ మురళీకృష్ణ కౌన్సిల్ సభ్యులకి చదివి వినిపించడం జరిగింది. ఈ సందర్భంగా ఎజెండాలోని (2) అంశాలను ఆమోదిస్తున్నట్లు చైర్ పర్సన్ జంగం కళ చెప్పగా, కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ విద్యాసాగర్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, మేనేజర్ డి స్వామి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుమతీ, రెవిన్యూఅధికారి సతీష్, శానిటరీ ఇంచార్జ్ ప్రదీప్ కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను

**ఒడితల ప్రణవ్**

**ముఖ్యమంత్రి, మంత్రులపై కౌశిక్ వ్యాఖ్యలు అర్థరహితం.**

**హుజురాబాద్ లో నీ అరాచకాలు సాగవు.**

**ఆరోపణలు తప్ప అభివృద్ధిపై ద్యాస లేదు.**

**ఎం.ఎల్.సీగా ఉన్న సమయంలో ప్రజలకు నీవు చేసింది శూన్యం.**

**కౌశిక్ తీరుపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన ప్రణవ్.**

**దళితులకు అన్యాయం చేసింది నీవు కాదా?**

**మార్కెట్ కమిటీల చైర్మెన్ నియమించడంలో వివక్ష చూపెట్టవ్..**

**నిరుద్యోగుల ఉసురుపోసుకొన్నది బీఆర్ఎస్.**

**మొగోడివైతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్ళీ హుజురాబాద్ లో గెలువూ**



హుజురాబాద్ అక్టోబర్ 26 (వాయిస్ టుడే): హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహారతీరుపై హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి వొడితల ప్రణవ్ తీవ్ర ఆగ్రహన్ని వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి,మంత్రుల మీద అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని,పార్టీ మారిన ఎమ్మెల్యేల పట్ల మాట్లాడే కౌశిక్ రెడ్డి నిజంగా మొగోడు అయితే హుజురాబాద్ నియోజకవర్గంలో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ గెలిపి చూపించాలని అన్నారు.గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక స్కాంలు చేస్తే,10 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక స్కీములు ప్రవేశపెట్టమని అన్నారు. పదేపదే ప్రెస్ మీట్ పెట్టి కాంగ్రెస్ నాయకులపై మాట్లాడితే పెద్ద లీడర్ అవుతానని అనుకోవడం కౌశిక్ రెడ్డి భ్రమ అని కెసిఆర్,కేటీఆర్ మెప్పు పొందడానికి ఇలా మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు.గతంలో తాను చెప్పినట్టుగా కౌశిక్ రెడ్డి ఒక బ్లాక్మెయిల్ స్టార్ అని సూసైడ్ పేరు చెప్పి హుజురాబాద్ లో గెలిచాడని అన్నారు.హుజురాబాద్ మార్కెట్ విషయంలో ఇక్కడి ప్రజలకు తీవ్ర అన్యాయాన్ని చేశాడని,దళితుల పట్ల వివక్ష చూపెట్టాడని కేవలం ఓట్ల కోసం మాత్రమే వారిని వాడుకున్నాడని,ఎమ్మెల్సీ గా ఉన్న సమయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వేయకుండా,పూర్తి స్థాయిలో దళిత బంధు ఇవ్వకుండా అన్యాయం చేశాడని అన్నాడు. ఎమ్మెల్సీగా,ప్రభుత్వ విప్ గా రెండు సంవత్సరాలు ఉండి ఇక్కడ ప్రజలకు అభివృద్ధి కూడా చేయలేదని ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో తాను హుజురాబాద్ ప్రజలకు ఏం చేశాడో చెప్పాలని అన్నాడు.అధికారంలోకి వచ్చిన పది నెలలలోపే తాము 10 కోట్ల నిధులను అభివృద్ధి చేసి చూపెట్టమని హుజురాబాద్,జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రులకు 30 లక్షలు కేటాయించామని అలాగే ఏల్లుగా ఎదురుచూస్తున్నటువంటి హుజురాబాద్ గ్రౌండ్ ట్రాకర్,ధమ్మక్కపేట గ్రామస్తుల నీటి సమస్యను పరిష్కారం చేస్తున్నామని త్వరలోనే వాటన్నిటికీ సంబంధించిన ప్రొసీడింగ్స్ ఇస్తామని అన్నారు.నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా అడ్డుకొని వారి ఉసురుపోసుకున్న పార్టీ బిఆర్ఎస్ అని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు.ప్రభుత్వానికి,ప్రజలకు తాను వారధిగా ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఆరు గారెంటీలు అమలు చేశామని,పదేళ్లు అధికారంలో ఉండి రైతులకు రుణమాఫీ చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 8 నెలల్లోనే రుణమాఫీ చేసిందని సాంకేతిక కారణాల వలన ఆగిన వారికి త్వరలోనే చేస్తామని అన్నారు.



## పారదర్శకంగా టీచర్ల సర్దుబాటు

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**252 మంది సర్దుబాటు**

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా, అక్టోబర్ 26: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల సర్దుబాటు పారదర్శకంగా చేపట్టామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లాలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 111, ప్రాథమిక ఉన్నత పాఠశాలలు 39, ప్రాథమిక పాఠశాలలు 330 ఉన్నాయి. కొన్ని పాఠశాలల్లో టీచర్ల కొరత ఉంది. దీంతో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా 252 మంది ఉపాధ్యాయులను సర్దుబాటు చేసేందుకు శనివారం కౌన్సిలింగ్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై సర్దుబాటు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయా పాఠశాలల వివరాలు పరిశీలిస్తూ.. ఉపాధ్యాయులను సర్దుబాటు చేశారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ఆయా పాఠశాలలకు కేటాయించిన ఉపాధ్యాయులు విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి విద్యార్థి పోటీ పరీక్షలలో విజయం సాధించేలా శిక్షణ ఇవ్వాలని ఆకాంక్షించారు. వృత్తి నిబద్ధత పాటిస్తూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఈఓ రమేష్ కుమార్, ఎంఈఓలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారుల పొలంబాట

### విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలి: డివిజనల్ ఇంజనీర్ నాగేశ్వరరావు




ముదిగొండ మండలం అక్టోబర్ 26 వాయిస్ టుడే : శనివారం విద్యుత్ శాఖ ముదిగొండ వారి ఆధ్వర్యంలో "విద్యుత్ శాఖ పొలంబాట" కార్యక్రమాన్ని పండ్రేగుపల్లి గ్రామంలో రైతుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం రూరల్ డివిజనల్ ఇంజనీర్ సీహెచ్.నాగేశ్వరరావు ముదిగొండ ఏఈ ఎం శ్రీనివాస్ మరియు ఎమ్.కృష్ణమూర్తి ఎల్. ఐ (ఏఎల్ఎం) జీ. రమేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి డివిజనల్ ఇంజనీర్ మాట్లాడుతూ రైతులు కెపాసిటర్లు తప్పనిసరిగా వాడాలని విద్యుత్తును పొదుపు చేయాలని సూచించారు,అలాగే రైతులు ఏమైనా సమస్యలు ఉన్నట్టయితే విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువచ్చి వెంటనే పరిష్కరించుకోవాలని కోరారు.అదే విధంగా ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ ఓబినబోయున. అమరయ్య,బాలు, శంకర్,కాశీం రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి వారిపాలిట దేవుళ్ళుగా మారండి



**పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "మెగా రక్త దాన శిబిరం"**

**ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.**

**రక్తదానం చేసి మిగితా వారికి ఆదర్శంగా నిలిచిన జిల్లా ఎస్పీ.**

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా, అక్టోబర్ 26: పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా( ఫ్లాగ్ డే) ఈ రోజు సిరిసిల్ల పట్టణ పరిధిలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల,కరీంనగర్, మంచిర్యాల, వరంగల్ రెడ్ క్రాస్ సొసైటి వారి సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ. రక్తదాన శిబిరానికి విశేష స్పందన సుమారుగా 650 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది, యువత పాల్గొని రక్తదానం చేయగా,రక్తదానం చెసిన వారికి ప్రశంస పత్రలను అందించి అభినందించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ఆమరవీరులు సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం ప్రాణత్యాగాలు చేశారని వారి త్యాగాలను వెలకట్టలేమన్నారు. అమరుల త్యాగ ఫలంగానే ఈరోజు ప్రజలందరూ శాంతియుతంగా, ప్రశాంతంగా ఉన్నారన్నారు.రక్త దానం చేయడం అనేది ఒక సామాజిక సేవా కార్యక్రమం అని, క్లిష్ట పరిస్థితులల్లో, ఉన్నప్పుడూ ఆపదలో ఉన్న ప్రాణాలు రక్షించడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇటువంటి సామాజిక సేవలలో పాల్గొని తోటి వారి ప్రాణాలను కాపాడటములో తమవంతు సహాయము గా రక్త దానం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి పెద్ద సంఖ్యలో యువకులు ముందుకు వచ్చి ఉత్సాహంగా పాల్గొనడం అభినందించ దగ్గ విషయం అని ,విధి నిర్వహణనే లక్ష్యంగా ప్రాణత్యాగం చేసి అమరులైన పోలీసులను ఈ సమాజం ఎప్పటికీ మరువదని, వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రజల ధన మాన ప్రాణాలను కాపాడుతూ సంఘవిద్రోహ శక్తుల చేతుల్లో బలైన అమర పోలీసులు వీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. రెగ్యులర్ పోలీసింగ్ తో పాటు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు,రాష్ట్రంలో ఉన్న ఎంతోమంది తలసేమియా, సికిల్ సెల్ అనీమియా,డెంగ్యూ వ్యాధిగ్రస్తులకు రక్తం చాలా అవసరం వారికి సహాయం కోసం అమరవిరుల స్మరకర్థం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సుమారు 600 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది, జిల్లాలోని యువకులు పాల్గొని విజయవంతం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు కుటుంబాలకు బాసటగా భద్రత స్కీమ్

### భద్రత ప్రమాద భీమా చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్



సూర్యాపేట ,అక్టోబర్26 వాయిస్ టుడే (ప్రతినిధి) సూర్యాపేట జిల్లా అర్మడ్ రిజర్వ్ నందు పని చేస్తున్న కానిస్టేబుల్ కోటేశ్వరరావు ఆకాలంగా మరణించడం జరిగినది. ఇతని కుటుంబ సభ్యులకు పోలీసు భద్రత స్కీమ్ ద్వారా 8 లక్షల రూపాయల చెక్కును ఈరోజు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ జిల్లా పోలీసు కార్యాలయం నందు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుంది. భద్రత పథకం సిబ్బంది కుటుంబాలకు బాసటగా ఉన్నది అన్నారు. ఈ కార్యక్రమం నందు అధనపు ఎస్పి నాగేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, పోలీసు సమంఘం సభ్యులు వెంకన్న, సెక్షన్ సూపరింటెండెంట్ విజయ్, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ కార్మికులపై రాజకీయ వేధింపులు ఆపాలి

**నెల నెల వేతనాలు ఇవ్వాలి**

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు**




సూర్యాపేట, అక్టోబర్ 26(వాయిస్ టుడే(ప్రతినిధి) క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న గ్రామ పంచాయితీ కార్మికులపై రాజకీయ వేధింపులు ఆపాలని, ప్రతి నెల వేతనాన్ని నేరుగా కార్మికుని అకౌంట్ లో వెయ్యాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండు చేశారు. శనివారం నాడు స్థానిక ఎం వి యన్ భవన్ లో జరిగిన గ్రామ పంచాయితీ కార్మికుల జిల్లా సదస్సులో నెమ్మాది ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు....ఈ సంధర్భంగా నెమ్మాది మాట్లాడుతూ నిత్యం గ్రామాల పరిశు భ్రత కొరకు కాల పరిమితి లేకుండా పని చేస్తున్న గ్రామ పంచాయితీ కార్మికులకు ఇచ్చే తొమ్మిది వేల ఐదు వందల రూపాయలకు మల్టీ పర్పస్ విధనామని పేరు పెట్టీ ఒకే కార్మికుడు అన్నీ పనులు చేయాలని నాటి టీ ఆర్ ఎస్ ప్రభుత్వం జీవో నెంబర్ 51 తెచ్చిందని దీంతో కార్మికుడు ప్రమాద భారిన పడి చనిపోతున్నారని నెమ్మాది ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామ పంచాయితీ కార్మికులల్లో అత్యాధికలు వెనుకబడిన తరగతుల వారు అని %బాజ,నా,దీజ%, మైనార్టీ వారని వారికి సమాన పనికి సమాన వేతనం 26 వేలు కేటగిరి వారీగా ఇవ్వాలని కోరారు, గ్రామ పంచాయితీ కార్మికులు బిల్ కలెక్టర్, ఎలక్ట్రీసియన్, కారోబార్ గా, పారిశుద్ధ్య కార్మికులు గా పనీ చేస్తున్నారని అందరికీ ఒకే వేతనం ఇవ్వడం న్యాయం కాదని అన్నారు...

గ్రామ పంచాయితీ కార్మికులకు ప్రతి నెలా వేతనాలు ఇవ్వాలని పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలని, రాజకీయ వేధింపులు ఆపాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, సవంత్సరానికి రెండూ జతల చెప్పులు, బట్టలు ఇవ్వాలని, పి ఎఫ్, ఈ ఎస్ ఐ అమలు చేయాలని, రిటైర్డ్ మెంట్ బైన్ఫిట్స్ ఇవ్వాలని కోరుతూ వచ్చే నవంబర్ 5, 6 తేదీల్లో చలో ఇందిరా పార్క్ కార్యక్రమం లో వందలాది మంది కార్మికులు పాల్గొనాలని నెమ్మా ది పిలుపునిచ్చారు. ఈ సమావేశం అనంతరం జిల్లా పంచాయితీ అధికారికి వినతి పత్రం అందజేశారు... ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయితీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమపంగి రాధ కృష్ణ, జిల్లా అధ్యక్షుడు ధనీయాకుల శ్రీనివాస్, నక్రేకంటి నర్సయ్య, మంగయ్య, భక్కయ్య, నాగయ్య, శోభ, విజయ్ కుమార్, సోమయ్య, ఈదయ్య, ఎల్లమ్మ, యాతకుల వెంకన్న, విజయ్ కుమార్, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.




## బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి క్వార్టర్‌ని ప్రారంభించిన హై కోర్ట్ జడ్జి వేణుగోపాల్



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 26 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి కన్నాల రహదారిపై నూతనంగా నిర్మించిన బెల్లంపల్లి సివిల్ జడ్జి గృహ ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇ.వి వేణుగోపాల్. బెల్లంపల్లి సివిల్ జడ్జి జె.ముఖేష్, మంచిర్యాల డిసిపి భాస్కర్, అసిస్టెంట్ కలెక్టర్ మోతిలాల్, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చిప్ప మనోహర్, సభ్యులు పుష్పగుచ్చాలతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఘన స్వాగతం పలికారు. అనంతరం నూతన కోర్టు ప్రాంగణంలో పోలీసుల వందనాన్ని స్వీకరించి జడ్జి నివాస గృహన్ని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరికృష్ణ, తహసీల్దార్ జోష్ణ, ఎంపీడీవో మహేందర్, బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలొద్దీన్, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, తాండూర్ సిఐ కుమారస్వామి, ఎస్సైలు రమేష్, ప్రవీణ్, ప్రసాద్, ఆంజనేయులు, ప్రసాద్, మంచిర్యాలకు చెందిన సీనియర్ న్యాయవాదులు ఎం.రవీందర్ రావ్, కోట మల్లయ్య, బెల్లంపల్లికి చెందిన సీనియర్ న్యాయవాదులు గోపి కిషన్ సింగ్, ఎం శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చిప్ప మనోహర్, న్యాయవాదులు అంకం శివ కుమార్, చేను రవికుమార్, రాము, సింగతి రాజేష్, సంతోష్, రాజేష్, రాజు, అనిల్, సంతోష్, సంగీత, ఉమారాణి లతోపాటు కోర్టు సిబ్బంది, అటవీ, పోలీసు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు



వాయిస్ టుడే ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26: మంగపేట మండల కేంద్రంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మహమ్మద్ యాకూబ్ పాషా ఆధ్వర్యంలో మండలంలోని రాజుపేట, సంగంపల్లి నిమ్మగూడెం చీపురుదుప్ప దోమడ ఏకేమల్లారం, కత్తి గూడెం,పలు గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు యాకుబ్ పాషా మాట్లాడుతూ నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం నుండి ప్రజలకు అందించే అనేక సంక్షేమ పథకాలను మరియు మోడీ యొక్క గొప్పతనాన్ని, దేశానికి మోడీ ప్రభుత్వం చేసిన సేవలను మోడీ యొక్క నేతృత్వంలో భారతదేశం అభివృద్ధి ప్రజలకు వివరించారు. ప్రజలు కేంద్ర ప్రభుత్వం వారి విధానాలపై హర్షం వ్యక్తం చేశారు. బిజెపి పార్టీలో చేరడానికి ఆసక్తి చూపారని మహమ్మద్ యాకుబ్ పాషా అన్నారు. మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున సభ్యత్వాలు నమోదయాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ఎర్రం గారి వీరకుమార్, జానకిరామ్, మండల కార్యదర్శి బొల్లికొండ సాంబయ్య,బోర్ నర్సాపూర్ భూత్ అధ్యక్షులు మోతె రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మహిళా ఉద్యోగులకు కౌన్సిలింగ్



మందమర్రి అక్టోబర్ 25 (వాయిస్ టుడే) : మందమర్రి ఏరియాలోని కే.కే ఓసి లో పనిచేస్తున్న మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్ లకు, సర్ఫేస్ లో వివిధ డెసిగ్నేషన్లో గల ఉద్యోగాల గురించి అధికారులు శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఓ టు జి.ఎం రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్ ఎంచుకున్న ఉద్యోగాలకు అనుగుణంగా శిక్షణ ఇచ్చి పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కే.కే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, కే.కే ఓసి గని మేనేజర్ రామరాజు, ఏఐటియుసి కే.కే ఓసి ఫిట్ సెక్రటరీ ఎం కుమారస్వామి, సంక్షేమ అధికారి సందీప్ పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

మక్తల్ అక్టోబర్ 26 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ మండలం పంచలింగాల గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో తొమ్మిది సంవత్సరములు ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి బదిలీపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వడ్వాట్ కు వెళ్లిన వి. భీమ్ రెడ్డి గణిత ఉపాధ్యాయులను, మరియు ఆరు సంవత్సరములు హిందీ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి పదోన్నతి పై ప్రాథమికోన్నత పాఠశాల రుద్రసముద్రం గ్రామానికి వెళ్లిన కుమార్ ప్రహ్లాద్ హిందీ ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,మరియు గ్రామస్తులు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందించి ఘనంగా వీడ్కోలు పలికినారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా వి. భీమ్ రెడ్డి అంకితభావంతో విధులను నిర్వహించి విద్యార్థులకు చదువుతోపాటు, వివిధ అనేక రంగాలలో విద్యార్థులను తీర్చిదిద్ది,వారిలో ఆధ్యాత్మిక చింతన,క్రమశిక్షణ,నైతిక విలువలు పెంపొందించినారని, పాఠశాల అభివృద్ధి, పాఠశాలకు మౌలిక వసతులు కల్పించే విషయంలో, మరియు పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు అందరితో చర్చించి హర్ష ఫౌండేషన్, గ్రామస్తుల సహకారంతో పాఠశాల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. హిందీ ఉపాధ్యాయులుగా కుమార్ ప్రహ్లాద్ అంకితభావంతో విధులు నిర్వహించి విద్యార్థులలో హిందీ భాష పట్ల అనేక నైపుణ్యాలను పెంపొందించి విద్యార్థులను తీర్చిదిద్దారని కొనియాడారు.ఇట్టి కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సుమిత్ర,పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వాతి, మాజీ సర్పంచ్ తిక్కమ్మ వెంకటప్ప, పాఠశాల మాజీ ఎస్ఎంసి చైర్మన్ బాపురం మహాదేవ్, ఉపాధ్యాయులు జైపాల్,రాజు,రమేష్,గ్రామస్తులు ఆనంద్,జయన్న గౌడ్, ఆంజనేయులు గౌడ్,రామలింగం, గంగాధర్ గౌడ్, మల్లేష్, రాజప్ప,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



## భర్తల కోసం భార్యల పోరాటం

**రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన సతీమణులు**

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : కొత్తగూడెంలో పోలీస్ కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు రోడ్డెక్కారు. 6వబెటాలియన్ కానిస్టేబుళ్లుగా పని చేస్తున్న భర్తల కోసం భార్యలు రోడ్డుపై బైఠాయించి శనివారం ధర్నాకు దిగారు. కొత్తగూడెం పాలకేంద్రం నుంచి సూపర్ బజార్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.ప్రభుత్వం వన్ పోలీస్ వన్ రూల్ ను అమలు చేయాలని, పోలీస్ డ్యూటీలో తమ భర్తలను వెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆరోపించారు. తమిళనాడు, కర్ణాటక పోలీసు విధానాన్ని అనుసరించాలని డిమాండ్ చేశారు. టీజీఎస్పీ హఠావో.. ఏక్ పోలీస్ బచావో అంటూ నినాదాలు చేశారు. పొరుగు రాష్ట్రాల్లోని పోలీస్ విధానాలను తెలంగాణలోనూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమ భర్తలు 8 గంటలకు మించి బెటాలియన్ కానిస్టేబుళ్లకు డ్యూటీ వేస్తుండటాన్ని నిరసిస్తూ ధర్నాకు దిగారు. గతంలో నెలకు ఎనిమిది రోజులు సెలవులు ఇచ్చేవారని, అయితే ప్రస్తుతం నెలకు నాలుగు రోజులు మాత్రమే సెలవు ఇస్తే ఎలా అంటూ ప్రశ్నించారు. తమ భర్తలతో కూలీ పనులు, చెత్త ఏరే పనులు, మట్టి పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. కానిస్టేబుళ్లతో వెట్టి చాకిరీ చేయిస్తున్నారని వాపోయారు. తరచూ పోస్టింగులు మారుస్తూ ఉండటంతో పిల్లల చదువులకు ఇబ్బంది ఎదుర్కొవాల్సి వస్తుందని అన్నారు. తమ సమస్యలు పరిష్కారించాలని కోరారు. కొత్తగూడెం ప్రధాన జాతీయ రహదారిపై కానిస్టేబుళ్ల భార్యలు, కుటుంబ సభ్యులు ధర్నా చేయడంతో ఉద్రిక్తత నెలకొంది. బెటాలియన్ పోలీసులకు ఐదేళ్ల పాటు ఒకే దగ్గర పోస్టింగ్ ఇవ్వాలని కోరారు. పోలీస్ కానిస్టేబుళు ్లగా విధులు నిర్వర్తిస్తున్న తమ భర్తలు ఇంటికి దూరంగా ఉంటున్నారని.నెలలో నాలుగు రోజులు మాత్రమే ఇంట్లో ఉంటున్నారని వాపోయారు. ఉద్యోగాల పేరుతో తమకు దూరం చేస్తున్నారని, ఇకనైనా ఒక రాష్ట్రం, ఒకే పోలీస్ విధానం అమలులోకి తేవాలని డిమాండ్ చేశారు.

## రక్తానికి ప్రత్యామ్నాయం లేదు

**2 సంవత్సరాల చిన్నారికి సకాలంలో బి నెగిటివ్ రక్తం అందజేత...**

**ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ మరియు రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**



కామారెడ్డి వాయిస్ టుడే అక్టోబర్ 26: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శిశురక్ష వైద్యశాలలో రక్తహీనతతో బాధపడుతున్న రెండు సంవత్సరాల చిన్నారి దీక్షిత (2) కి అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తం కోసం రక్తనిధి కేంద్రాలలో సంప్రదించినప్పటికీ అందుబాటులో లేకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఐవీఎఫ్ సేవాదని రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో వెంటనే స్పందించి వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్ రెడ్డి సహకారంతో సకాలంలో బి నెగిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ సంవత్సరానికి నాలుగు సార్లు రక్తదానం చేస్తూ ఆపదలో ఉన్న ఎందరో గర్భిణీ స్త్రీలకు,డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారికి, అనీమియా వ్యాధిగ్రస్తులకు,వివిధ ఆపరేషన్ల నిమిత్తమై రక్తాన్ని అందజేస్తున్న రక్తదాత వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్ రెడ్డి కి తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్,ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కామారెడ్డి జిల్లా తరపున అభినందనలు తెలియజేశారు, వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయం ఇప్పటివరకు అందుబాటులో లేదని మానవత్వంతో ఉన్న వ్యక్తులు ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి ముందుకు వచ్చి ప్రాణదాతలు కావాలని విజ్ఞప్తి చేశారు.

## అన్ని శాఖల సహకారంతో ఈ సంవత్సరం నుండి కొత్తగా ప్రారంభిస్తున్న ఆరు ట్రేడ్ లలో అడ్మిషన్‌ల భర్తీ

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



కామారెడ్డి వాయిస్ టుడే అక్టోబర్ 26: శనివారం రోజున బిచ్కుంద మండలంలోని ప్రభుత్వ ఐ టి. ఐ. లో నిర్వహిస్తున్న అడ్మిషన్ల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బిచ్కుంద చుట్టు ప్రక్కల మండలాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, అన్ని గ్రూప్ లో అడ్మిషన్ ప్రక్రియపై ప్రజలకు తెలిసే విధంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ నెల 30 వరకు అడ్మిషన్స్ జరుగుతున్న నేపథ్యంలో ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో అడ్మిషన్స్ పై టాం టాం చేపట్టని తెలిపారు. అన్ని ట్రేడ్ ల్లో అడ్మిషన్స్ పూర్తి చేసేలా గ్రామాల్లోని పంచాయతీ సెక్రటరీ ల ద్వారా యువతను గుర్తించి పదవ తరగతి అర్హత, 40 సంవత్సరాల వయసు లోపు గల నిరుద్యోగ యువతను ఈ కోర్సు అనంతరం ఉపాధి అవకాశాలపై వివరించి అడ్మిషన్ తీసుకునే విధంగా చూడాలని తెలిపారు. మహిళా సంఘాల సమావేశాలలో వివరించాలని తెలిపారు. అనంతరం కొత్తగా నిర్మిస్తున్న భవన పనులను కలెక్టర్ పరిశీలించి, పనులను వేగవంతం చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతీ రోజూ పనులకు సంబంధించిన వివరాలు పనుల పురోగతికి సంబంధించిన ఫోటోలను వాట్సాప్ ద్వారా పంపించాలని తెలిపారు. అనంతరం టాటా వారిచే సరఫరా చేయబడిన ఎక్విప్మెంట్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, ఇంజనీరింగ్ అధికారులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్‌లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



సూర్యాపేట ,అక్టోబర్ 26(వాయిస్ టుడే ప్రతినిధి) పేదవారికి ప్రభుత్వ హాస్పిటలలో మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శనివారం సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకం తో ప్రభుత్వ హాస్పిటల్ కి వస్తున్నారని వారి నమ్మకాన్ని నిజం చేసేలా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు ప్రభుత్వ హాస్పిటల్ లో సేవలు అందించాలని సూచించారు.

మాత శిశు సంరక్షణ కేంద్రం పరిశీలించి ప్రసవాలు రోజు వారీగా, నెల వారీగా ఎన్ని అవుతున్నాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.మాత శిశు సంరక్షణ కేంద్రానికి వచ్చే పెషేంట్స్ వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు.ప్రసూతి కోరకు తీసుకొచ్చిన ఆశ కార్యకర్తలతో కలెక్టర్ మాట్లాడి వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.తదుపరి ఎమర్జన్సీ చైల్డ్ కేర్ సెంటర్ ను పరిశీలించి తక్కువ బరువు తో పుడుతున్న బేబి లకు ,పచ్చ కామెర్లు వచ్చిన బేబీ లకు , నెలలు రాకముందు పుట్టిన బేబీ లకు అందిస్తున్న చికిత్స లను సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు.అలాగే ఊపిరితిత్తులలో నిమ్ము తో ఇబ్బంది పడుతున్న మరియన్న తో కలెక్టర్ మాట్లాడి వైద్య సేవలు అందించాలని సిబ్బంది కి సూచించారు. ఒపీ, ఐపీ రిజిస్టర్లు, సిబ్బంది హాజరు కి సంబందించిన రిజిస్టర్లని పరిశీలించారు.సిబ్బంది సమయ పాలన పాటిస్తూ ప్రజలకి వైద్య సేవలు అందించాలని అన్నారు. రోగ నిర్ధారణ పరీక్షలు చేసే టి హబ్ సెంటర్ ని , సెంట్రల్ డ్రగ్ సెంటర్,ఫార్మసి స్టోర్ లను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకొని అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని లేని వాటిని ముందుగానే తెప్పించుకోవాలని ఆదేశించారు. మందులు లేవు చెప్పకూడదని లోని వాటిని వెంటనే తేప్పించాలని అన్నారు.

జి జి హేచ్ ఆవరణలో నిర్మిస్తున్న నూతన బిల్డింగ్ ని కలెక్టర్ పరిశీలించారు. కూలీలను ఎక్కువ గా ఏర్పాటు చేసుకొని త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చేలాగా కృషి చేయాలని కాంట్రాక్టర్ కి సూచించారు. ఈ కార్యక్రమం లో రెసిడెన్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ సంధ్య, డాక్టర్ ప్రశాంతి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సత్య గౌడ్

ముదిగొండ మండలం అక్టోబర్ 26 వాయిస్ టుడే : జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన సత్యగౌడ్ తోడుపునూరి ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా సత్య గౌడ్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి, జనగణనలో కులగణన చేయాలని, ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఉద్యమం లాగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు..జనాభా దామాషా ప్రకారం కేంద్రం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని అందుకు పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీ, చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. వికసిత్ భారత్ అంటే అంబాని, ఆధాని కాదని, దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీలైన బహుజనులను బాగుచేయడమని అన్నారు. అలాగే తనపై నమ్మకంతో జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించినందుకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం కమిటీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో జాతీయ విద్యార్థి సంఘం కమిటీ అధ్యక్షుడు విక్రం గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కులకచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి పండ్ల మనోజ్ ,గణేష్ చారి,దుర్గా గౌడ్, జాజుల లింగం గౌడ్, సంధ్య పాల్గొన్నారు.

## హరిఓం ఇనుప పైపులు కంపెనీపై చర్యలు తీసుకోవాలి

### పర్యావరణం కాలుష్య నిర్మూలన చెయ్యాలి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా అక్టోబర్ 26 జడ్చర్ల :బాలానగర్ మండలం పరిధిలో ఉన్న పెద్దాయిపల్లి, శేరిగూడ, కేతిరెడ్డిపల్లి, గ్రామాల రైతులు హరిఓం ఇనుప పైపుల తయారీ కంపెనీ పై పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ గ్రామలశివారి లో కంపెనీ నడుపుతూ యజమానుల నిర్లక్ష్యం వలన కలుషితమైన నీటిని విడుదల చేస్తున్నారు నీరు కలుషితమైన ఈ నీటిని తాగడం వల్ల జంతువులు మృతి చెందడం జరిగింది. చుట్టుపక్కల ఉన్న రైతులు నష్టాన్ని జరుగుతుందని కంపెనీపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ బోర్డ్, హైదరాబాద్ తనిఖీ నిర్వహించి, తక్షణమే కంపెనీపై చర్యలు తీసుకోవాలని పర్యావరణ శాఖ మంత్రి చర్యలు తీసుకొని వినతి పత్రం అందజేశారు కార్యక్రమంలో పి. భాస్కర్ రెడ్డి, జె. రాజేందర్ రెడ్డి, సత్యనారాయణ, వి. చెన్నరాయుడు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి



అనంత పురం అక్టోబర్ 26 వాయిస్ టుడే: శింగనమల మండలం నాయనపల్లి క్రాస్ వద్ద కారు లారీ ఢీకొన్న సంఘటనలో ఇస్కాన్ కు చెందిన ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందడం చాలా బాధకరమని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలియజేశారు.దైవ బోధనకు వెళ్ళి తిరిగి వస్తుండగా ఈరోడ్డు ప్రమాదం జరగడం చాలా బాధకరమని తెలియజేశారు.వారి మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.వారి పవిత్రమైన ఆత్మలకు శాంతి చేకూర్చాలని ఆశ్రీకృష్ణ పరమాత్ముడిని వేడుకుంటున్నట్లు తెలియజేశారు.మృతుల బంధువులకు ఎమ్మెల్యే శ్రావణి ఫోన్ చేసి తమ ప్రగాఢ సానుభూతినీ వ్యక్తం చేశారు.వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనో ధైర్యాన్ని అందించాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

## మారుమూల ప్రాంతాలకు కూడా ఇంటర్నెట్ 4జి సేవలు అందించాలి

### తారాచంద్ ( సి సి ఏ) కంట్రోలర్ కమ్యూనికేషన్ అకౌంటింగ్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 26: శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ ఎస్ తారాచంద్ సీసీఏ ( కంట్రోలర్ మరియు కమ్యూనికేషన్ అకౌంటింగ్ ) జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి జిల్లాలో బిఎస్ఎన్ఎల్, టి ఫైబర్ వారు చేపడుతున్న ఇంటర్నెట్ 4జీ మొబైల్ టవర్స్ అభివృద్ధి పనుల గురించిసమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా సీసీఏ తారాచంద్ మాట్లాడుతూ నేటి రోజుల్లో సెల్ అంతర్జాల సేవలు చాలా అవసరమని ప్రభుత్వ సేవలు పొందేందుకు ప్రాధాన్యత బట్టి టవర్లు నిర్మాణం చేపడతామన్నారు. జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో కూడా బిఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్, 4జి మొబైల్ సేవలు అందించడం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో కృషి చేస్తున్నామని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఇంటర్నెట్ ఫోర్ జి మొబైల్ సేవలు అందించడం కోసం తమ వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు. జిల్లాలో బిఎస్ఎన్ఎల్ వారు చేపడుతున్న అభివృద్ధి పనులు జిల్లా పంచాయతీ జిల్లా ప్లానింగ్ అధికారుల సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. మారు మారుమూల ప్రాంతాలలో టవర్లు ఏర్పాటు చేయటానికి ప్రజల్లో రేడియేషన్ గురించి వీడియోల ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు. తద్వారా మారుమూల గిరిజన ప్రాంతాలలో నివసిస్తున్న విద్యార్థులు ప్రజల అభివృద్ధికి దోహదం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఎన్ఐసి డిఐజి సుశీల్ కుమార్ బిఎస్ఎన్ఎల్ డీజీమ్ శ్రీనివాస్, ఏజీఎంసుధీర్, ఎస్ డి ఈ సక్రు నాయక్, షకీల్, బాలాజీ, ఏ ఏ ఓ ఉదయ్, ఓఎస్ శివరాంజీ, టి ఫైబర్ ఆఫీసర్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు



# కొత్తగూడెంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

### విజయవంతం చేసేందుకు అందరు సహకరించాలి

### ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, జారే ఆదినారాయణ



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 26: భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెంలో ఈ నెల 28 నుండి రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను జయప్రదం చేసేందుకు అందరు సహకరించాలని ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, జారే ఆదినారాయణ పిలుపునిచ్చారు. శనివారం కొత్తగూడెం విద్యానగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు సహాయ సహకారాలు అందిస్తుందని ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, జారే ఆదినారాయణ అన్నారు. దేశంలో సంప్రదాయ క్రీడల్లో కబడ్డీకి ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడిగా క్రీడాకారులకు ప్రోత్సాహం అందించి వారిలో కబడ్డీ క్రీడ నైపుణ్యాలను పెంచేందుకు కృషి చేస్తున్నామని అందులో భాగంగా మంత్రి పొంగులేటి జన్మదినం సందర్భంగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన జట్లతో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో పిఎస్ఆర్ ట్రస్ట్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 28, 29, 30 తేదీల్లో రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామన్నారు. కోరం కనకయ్య మాట్లాడుతు అక్టోబర్ 28 నాడు ఓల్డ్ బస్ డిపో నుండి కళాకారులు, క్రిడాకారులతో ర్యాలీ నిర్వహించి పోటీలు ప్రారంభిస్తామని, ప్రతి రోజు కబడ్డీ మ్యాచ్ లు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఫ్లడ్ లైట్లు వెలుగులో ప్రో కబడ్డీ పోటీల స్థాయిలో జరుగుతాయన్నరు. ఈ పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లాలకు చెందిన 10 మెన్, 6 ఉమెన్ ఇన్విటేషన్ టీం లు పాల్గొంటాయని, ప్రో కబడ్డీ మాదిరిగా పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. జాతీయ స్థాయిలో నైపుణ్యత కలిగినటువంటి రిఫరీలతో క్రీడలను నిర్వహిస్తామని, ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా జిల్లా కేంద్రం కొత్తగూడెంలో కబడ్డీ ఫీవర్ మొదలైందని మీడియా మిత్రులు మన జిల్లా కేంద్రంలో జరుగుతున్న రాష్ట్ర పోటీలకు సంబంధించిన విషయాలను తమ ప్రచార మాధ్యమాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా తెలియచేసి జిల్లా ఖ్యాతిని పెంచేందుకు సహకరించాలన్నారు. ఈ సమావేషంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్, జనరల్ సెక్రటరీ స్వాతిముత్యం, మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నాగేంద్ర త్రివేది, తూము చౌదరి, నాయకులు పెదబాబు, జెవిఎస్ చౌదరి, కౌన్సిలర్లు వై శ్రీనివాస్ రెడ్డి, తలుగు అనిల్, నాయకులు రాయల శాంతయ్య, మైనారిటీ నాయకులు మహమ్మద్ గౌస్, అయూబ్ ఖాన్, జానీ భాయ్, మహిళా నాయకురాళ్లు హైమావతి, వాణిరెడ్డి, రమాదేవి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.



## యదగిరిశుని కొండపై సంస్కృతిక కార్యక్రమాలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో నటరాజ నృత్య అకాడమీ వికారాబాద్ వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు.భక్తులు నృత్య ప్రదర్శన తిలకించి ఆనంద పడ్డారు.

## ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభ కరపత్రం విడుదల

### టీఎంఆర్పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ పృధ్విరాజ్ మాదిగ

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 26 : రామవరం లో మాదిగ విద్యార్థుల ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభ కరపత్రం విడుదల చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఎంఆర్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్ మాదిగ. తెలంగాణ మాదిగ యువసేన.(టి యం వై ఎస్)రాష్ట్ర ఉపాధ్యక్షులు మాతంగి సంతోష్ మాదిగ. హాజరై మాట్లాడుతూ. నవంబర్ 6 వ తేదీన కొత్తగూడెంలో జరిగే ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభకు ముఖ్య అతిథులుగా టి ఎమ్ ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు ఇటిక రాజు మాదిగ హాజరవుతారని అన్నారు ఖమ్మం, భద్రాద్రి ఉమ్మడి జిల్లాలో ఉన్న మాదిగలు మాదిగ ఉపకులాలు మాదిగ విద్యార్థులు.ఈ యొక్క సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ మండల నాయకులు.విగ్నేష్. రవి. సుధాకర్. సురేందర్. ప్రేమ్. భరత్ .మోహన్ . శ్రీనాథ్. వినయ్. త్రి నాథ్. రాహుల్. తిరుపతి. ఉపేందర్. తదితర నాయకులు పాల్గొన్నారు.



## ప్రతినెల 30వ తారీకు పౌర హక్కుల దినోత్సవం జరపాలి

### కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముదాల పరుశురాములు



మిర్యాలగూడ అక్టోబర్ 26(వాయిస్ టుడే ): ప్రతి నెల 30వ తేదీన జరిగే పౌర హక్కుల దినోత్సవాన్ని అశ్రద్ధ వహించకుండా ప్రభుత్వం జరిపించాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు అన్నారు. మిర్యాలగూడ లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చి అనంతరం వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో అన్ని మండలాలలో గ్రామపంచాయతీలో తహసిల్దార్ ఎస్సై యొక్క సమావేశంలో పాల్గొని దళితులపై జరుగుతున్నటువంటి దాడులను గ్రామంలో వివక్షత గుడిలోకి దళితుల ప్రదేశం దళితులపై జరిగే దాడులు మహిళలపై జరిగే అత్యాచారాలను మహిళల పట్ల వివక్షతను అడిగి తెలుసుకోవాల్సిన బాధ్యత మండలంలో ఉన్న తహసిల్దార్ ఎస్సైలకు ఉన్నదని ఆయన అన్నారు. పట్టణ ప్రాంతాలలో ఇంటికి కిరాయి కోసం అడిగితే కుల ప్రాతిపదికన అద్దెకు ఇస్తున్నారు అని, దళితలం ఎస్సీ కులం అని చెబితే మేము దళితులం అని చెప్పితే ఇల్లు కిరాయికి ఇచ్చే పరిస్థితి లేదు, దళితుల పట్ల వివక్షత విపరీతంగా ఉన్నదని ఆయన అన్నారు. కొన్ని గ్రామీణ ప్రాంతాలలో గుడిలోకి దళితులు రానివ్వని పరిస్థితులు గ్రామాల్లో ఉన్నాయని అలాగే రచ్చబండ దగ్గర గాని దేవుని గుడిలో కానీ వివిధ రూపాలలో దళితుల పట్ల వివక్షత కనిపిస్తుందని అన్నారు, దేశంలో బిజెపి ప్రభుత్వం పరిపాలిస్తున్న రాష్ట్రాలలో ఇప్పటికి దళితులపై దాడులు ఆగడం లేదని దళితుల పట్ల వివక్షత చూపిస్తున్నారని , బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం పట్ల గౌరవం ఉందని చెప్పి దళితులను వివక్షకు గురిచేయడమే కాకుండా, అనేక రూపాల్లో అవమాన పరుస్తున్నారు అని , దళితులో చదువుకొని కొంత మంచి స్థానాల్లో ఉన్న అక్కడ అన్న పై ఆధారులతో వివక్ష తపట్లేదు అని, భారతదేశంలో ఆవు మూత్రానుకున్న విలువ మానవ సమాజంలో మానవుడైన దళితులకు లేదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడి రెక్క మల్లయ్య కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు దైద దేవయ్య బొంగరాల వెంకటయ్య బొల్లంపల్లి పాపారావు దైవ జనార్ధన్ అచ్చాలు తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలను వెంటనే తగ్గించాలి

### కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి

### కేరళ తరహాలో రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలి.

### మోతే తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు



సూర్యాపేట/మోతే: అక్టోబర్27 (వాయిస్ టుడే ప్రతినిధి). దేశవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు మోతే తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ దేశంలో నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని, వాటిని నియంత్రించడంలో బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. 2024 ఎన్నికలలో అచ్చుద్దిన్ పేరుతో దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు కావస్తున్నా నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని. పెరుగుతున్న ధరలను అరికట్టేందుకు చర్యలు చేపట్టడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం పూర్తిగా వైఫైల్యం చెందిందని విమర్శించారు.పెరిగిన ధరలతో పేద, మధ్యతరగతి ప్రజలు,కార్మికులు,వ్యవసాయ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ సంపదను మాత్రం పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు కట్ట పెడుతున్నారని విమర్శించారు. బిజెపిఅధికారాన్ని అడ్డుపెట్టుకొని కార్పొరేట్ శక్తులు ప్రజల సంపదను లూటీ చేస్తున్నారనిఅన్నారు. ధరల భారం ప్రజలపై పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ ఆహార సంస్థలలో మూలుగుతున్న బియ్యం, గోధుమలు తదితర నిత్యవసర వస్తువులను పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. ధరలు పెంచేందుకు బడాబాబులు బ్లాక్ మార్కెట్ల లో నిలువ ఉంచిన నిత్యవసర వస్తువులను వెలికి తీసి పేదలకు ఇవ్వాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. కేరళ సిపిఎం ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులను ప్రజలకు అందిస్తుందని దేశవ్యాప్తంగా ఈ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనికోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్. ఐ. నిర్మల, పద్మజలకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీను, కిన్నెర పోతయ్య, కక్కిరేణిసత్యనారాయణ,గుంట గాని యేసు,నాగం మల్లయ్య,దోస పాటి శ్రీనివాస్,చర్లపల్లి మల్లయ్య,బానోత్ లచ్చిరాం,జంపాల స్వరాజ్యం,అండం వెంకటమ్మ,బానోతు రమేష్,ఉపేందర్,బానోతు వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

# శనిగరం ప్రాజెక్ట్‌లో చేపలు వదిలిన మంత్రి పొన్నం



వాయిస్ టుడే ప్రతినిధి(హుస్నాబాద్ నియోజకవర్గం) అక్టోబర్ 26: హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం శనిగరం రిజర్వాయర్ లో 100 శాతం రాయితీ పై ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై నారు. శనిగరం ప్రాజెక్ట్ లో పూజలు చేసి చేప పిల్లలు విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్,సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట కాంగ్రెస్ ఇంచార్జి పూజల హరికృష్ణ,శంకర్ రాథోడ్ రాష్ట్ర మత్స్య శాఖ అడిషనల్ డైరెక్టర్ , సిద్దిపేట ఫిషరీస్ అధికారులు, ఈఎన్సి, సిద్దిపేట గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి ,ఆర్డీవో , నియోజకవర్గ ముఖ్య నేతలు, అధికారులుఅయ్యారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడు తూ.శనిగరం ప్రాజెక్ట్ లో చేప పిల్లల విడుదల చేయడం జరిగిందన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం బలహీన వర్గాలకు మరింత న్యాయం చేయాలని ఆర్థికంగా ఎదగాలని చేప పిల్లల పంపిణీ గతానికి మించి చేస్తున్నాంఅని తెలిపారు. గతంలో చేప పిల్లల పంపిణీ చేయడానికి పాత బకాయిలకోసం కొంత ఇబ్బంది పడ్డారు. అవి క్లియర్ చేస్తామన్నారు. సిద్దిపేట జిల్లాలో మత్స్య సహకార సంఘాలు ఉన్నవాటికి పరిమితం కాకుండా నీటి నిల్వలు ఉన్న దగ్గర కూడా చేప పిల్లలు విడుదల చేయాలని కలెక్టర్ ను కోరుతున్న.. హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రతి చెరువులో చేప పిల్లలు విడుదల చేసుకునే బాధ్యత ప్రజల దే అన్నారు . మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి కుల వృత్తులుకూడా మారాలన్నారు. మత్స్య శాఖ కు సంబంధించి మొబైల్ మార్కెట్ లు అమ్ముకోవడానికి మౌలిక వసతులు తదితర వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు

హుస్నాబాద్ నియోజకవర్గంలో శనిగరం దగ్గర ప్రభుత్వ స్థలంలో ఫిష్ మార్కెట్ పెడతామన్నారు ఆర్డీవో గారు స్థల సేకరణ చేయాలని సూచించారు

హైదరాబాద్ వెళ్లే వారు ఇక్కడ చేపలు కొనుక్కొని పోయేలా అభివృద్ధి జరగాలన్నారు. శనిగరం గెస్ట్ హౌజ్ పునరుద్ధరణ చే సీ ఇక్కడ టూరిజం అభివృద్ధి చేస్తామన్నారు.ఫిష్ పాండ్ ను పునరుద్ధరణ చేయాలి.. దానిని ఆక్టివ్ చేయాలన్నారు. మత్స్య సంపద,పశు పోషణ పాలు , కోళ్ళు పై ఎక్కువ దృష్టి సారించాలన్నారు. ఆయిల్ ఫాం,డ్రాగన్ ఫ్రూట్ ,చేపల చెరువు ,కోళ్ళు పెంపకం ,అవులు గేదెల పెంపకం పై రైతు వేదికల వద్ద అవగాహన కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు . బ్యాంకర్ల తో కూడా మీటింగ్ లు పెట్టి లోన్లకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా కుల వృత్తుల ద్వారా మోడీపికేశన్ ట్రైనింగ్ ఇచ్చి మారుతున్న కాలానికి అనుగుణంగా మారేలా శిక్షణ ఇస్తామన్నారు. కాలువల ద్వారా ప్రతి గ్రామంలో నీళ్ళు అందించాలని ..అది అందరి ఆకాంక్షఅని అన్నారు . రాజశేఖర్ రెడ్డి గారు ప్రాజెక్ట్ ప్రారంభించిన తరువాత గత ప్రభుత్వం లో జాప్యం జరిగిందన్నారు. ఇప్పుడు ప్రాజెక్ట్ వేగంగా పూర్తి చేస్తామన్నారు కాలువల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. డబుల్ రోడ్లు పూర్తి అయిన దగ్గర అవెన్యూ ప్లాంటేషన్ కింద ఇరువైపులా చెట్లు నాటలన్నారు. విదేశాల్లో మంచిగా లక్షల్లో జితాలు వచ్చే విధంగా ట్రైనింగ్ ఇచ్చి ఎంప్లాయ్మెంట్ వీసా ఇచ్చి పంపించే కార్యక్రమం ఉంటుందన్నారు. త్వరలోనే టాంకాం ఉద్యోగాలు ఇచ్చే కార్యక్రమం చేపడతామన్నారు.



## తంగళ్లపల్లిలో జిల్లా గ్రంధాలయం చైర్మన్‌కు సన్మానం

వాయిస్ టుడే ప్రతినిధి(హుస్నాబాద్ నియోజకవర్గం)అక్టోబర్26: సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నియమితులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీ కేడం లింగమూర్తి ని కోహెడ మండలం తంగళ్లపల్లి గ్రామంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేకంగాకలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సన్మానం చేసినారు. కార్యక్రమం లోసీనియర్ కాంగ్రెస్ నాయకులు బండిపల్లి నారాయణ. మండల పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య పాము శ్రీకాంత్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పులి రాజు గౌడ్ సోషల్ మీడియా కన్వినర్ అబ్దుల్ రఫీ సంపత్ గౌడ్ సత్యం గౌడ్ తంగళ్లపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## కర్నిలో దొంగతనం... నగదు, బంగారం అపహరణ

మక్తల్ అక్టోబర్ 26 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ మండలంలోని కర్ని గ్రామంలో రెండు రోజులు వరుసగా రెండు ఇళ్లలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. శుక్రవారం దామొల్ల మాధవి గౌడ్ భర్త దామొల్ల గుంటప్ప గౌడ్ ( 40 ) ఆటో డ్రైవర్ ఇంట్లో మధ్యాహం సమయంలో పాఠశాల నుండి ఇంటికి వచ్చిన పిల్లలు తలుపు తాళం విరగగొట్టడాన్ని గమనించి చుట్టుప్రక్కల వారికి తెలపడంతో తండ్రి గుంటప్ప గౌడ్ కు చుట్టుప్రక్కల వారు సమాచారం ఇవ్వడంతో ఇంటికి వచ్చి చూడగా నగదు చోరీ జరిగిందని గమనించి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇక శనివారం ఉప్పరి పొలం పనులకు వెళ్లిన తరువాత వారి పెద్దమ్మ కూతురు ఆరోగ్యం భాగోగాల గురించి హాస్పిటల్ కు తీసుకెళదాం అని ఫోన్ కాల్ రావడంతో డ్రెస్ చేంజ్ చేసుకొని వెళదామని ఉప్పరి చంద్రకళ కుమారుడు ఇంటికి రాగా.. తలుపు తాళం తెరవక ముందే క్రింద పడడంతో అనుమానాస్పదంగా ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలో ఉన్న డబ్బు, నగలు చోరీ జరిగిందని గమనించి పోలీస్ లకు ఫిర్యాదు చేశారు. ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని ఆరా తీసి విచారించారు. దొంగలను త్వరగా పట్టుకుంటామని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు తెలిపారు.

## అక్రమ బ్రిడ్జ్ నిర్మాణాన్ని కూల్చివేయాలని ఆర్డీవోకు వినతి

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 26 2024(వాయిస్ టుడే) : పెద్దనపల్లి సమీపంలో ఒక ధార్మిక సంస్థకు వెళ్లే మార్గంలో ప్రకృతి సిద్ధంగా ప్రవహించే కాలువపై నిర్మిస్తున్న అక్రమ బ్రిడ్జిని వెంటనే కూల్చివేయాలని, బ్రిడ్జిని నిర్మిస్తున్న ప్రైవేటు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం బిజెపి ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు కోడి రమేష్ ఆధ్వర్యంలో నాయకులు బెల్లంపల్లి ఆర్డీవో కార్యాలయంలో మెమోరాండం అందజేశారు. సామాన్య ప్రజలు చిన్నపాటి ఇల్లు నిర్మాణం జరిపితే హంగామా సృష్టించే రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఒక ధార్మిక సంస్థ ఎవరి అనుమతులు లేకుండా ప్రైవేటు బ్రిడ్జి నిర్మిస్తున్న ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. చట్టాన్ని ఉల్లంఘించి ఈ బ్రిడ్జిని ప్రైవేట్ వ్యక్తులు రియల్ ఎస్టేట్ వెంచర్ల కోసం నిర్మిస్తున్న ఇరిగేషన్ అధికారులు అటువైపు చూడలేదని వాపోయారు. అక్రమంగా ప్రైవేటు వ్యక్తులు నిర్మిస్తున్న ఈ బ్రిడ్జిని వెంటనే కూల్చివేయాలని, ఇందుకు బాధ్యులైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాసిపేట మండల అధ్యక్షులు సూరం సంపత్ కుమార్, బెల్లంపల్లి పట్టణ ఉపాధ్యక్షులు రాంచందర్, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు కనకం శ్రీనివాస్, జీదుల రాములు, జిల్లా కార్యదర్శి కోడి సురేష్, పుల్లూరి రామ్ రెడ్డి, బాలరాజు, విష్ణువర్ధన్, సాయి తదితరులు పాల్గొన్నారు.



## ఎంబిబిఎస్ సాధించిన దివ్యను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా అక్టోబర్ 26: జడ్చర్ల, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సామాన్య కుటుంబం చదువుతున్న విద్యార్థికి దివ్య ఉన్నత విద్య కోసం 50,000. రూ, ఆర్థిక సహాయం అందించినారు బాల్ నగర్ మండల్ తీర్మాలగిరి, గ్రామానికి చెందిన పేద విద్యార్థికి దివ్య కష్ట పడి చదివి ఎంబిబిఎస్ సిటు సాధించడం జరిగింది, దివ్య శనివారం శాలువాతో సన్మంచి విద్యార్థిని అభినందించారు మారుమూల గ్రామం నుండి కుసుమం దివ్య, ఎంబిబిఎస్ సీటు సాదించినందులకు వారి తల్లిదండ్రులను అభినందించారు ఆర్థిక ఇబ్బందులు ఉన్న విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎంబిబిఎస్ సాధించారని, ఇలాంటి విద్యార్థులను మరింత ప్రోత్సహించాలని ఆయన అన్నారు అమే తండ్రి అంజయ్యకు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో 50వేల రూ, అందజేశారు ఈ కార్యక్రమంలో, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## తుడుందెబ్బ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 26: ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ, మహా సభలను విజయవంతం చేయాలనీ తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్లు సిద్దబోయిన లక్ష్మీ నారాయణ,ఆగబోయిన రవి,ఈసం నర్సింగరావు,లు పిలుపునిచ్చారు ఈ రోజు ఇల్లందు మండల కేంద్రం లో జిల్లా కన్వీనర్ సనప కోటేశ్వరావు అధ్యక్షతన జరిగిన సమావేశంకు ముందు బస్టాండ్ సెంటర్ లో గల ఆదివాసీల ఆశాజ్యోతి పోరాట యోధుడు కొమరం భీమ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి అనంతరం సమావేశం లో వారు మాట్లాడుతూ రాష్ట్రము లోని ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం తుడుందెబ్బ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఉద్యమం లో మమేకం కావాలని ఇందుకోసం క్షేత్ర స్థాయిలో పతిష్టమైన నిర్మాణాత్మక కార్యాచరణ ని రూపొందించుకోవాలని ప్రజా పోరాటాల దరనే ఆదివాసులకు న్యాయం జరుగుతుంది అందుకే నవంబర్ నెలలో ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం రెండు జిల్లాల మహాసభలను నిర్వహించడం జరుగుతుందని ఈ మహా సభలను విజయవంతం చేసేందుకు ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నాయకత్వం మమేకమై పని చేయాలనీ మహా సభల కరపత్రాన్ని ఆవిష్కరణ చేయడం జరిగింది కార్యక్రమం లో ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల,మండలాల నాయకులు కల్తీ రాంప్రసాద్,దారబోయిన రమేష్,పాయం లక్ష్మీనర్సు,తాటి పుల్లయ్య,కోరేం క్రిష్ణ,ఈసాల వెంకన్న,ఈసం వెంకన్న,ఈసం భాస్కర్ లు పిల్గొన్నారు.



## ఎమ్మెల్యే "పాయం" ను కలిసిన ఆర్టీవో

భద్రాచలం, అక్టోబర్ 26 ( వాయిస్ టు డే) భద్రాచలం రవాణా శాఖ అధికారి గా నూతనం గా బాధ్యతలు చేపట్టిన సంగం. వెంకట పుల్లయ్య శనివారం తెలంగాణ గెజిటెడ్ అసోసియేషన్ బృందం తో పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఎమ్మెల్యే నీ ఆర్టీవో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ బృందం మణుగూరు ఎంపీడీవో శ్రీనివాస రావు, రాఘవ రెడ్డి, %=%. రాజిరెడ్డి, మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి భద్రయ్య, మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సత్య ప్రకాష్, %వీణ% ఖుర్షీద్ అహ్మ ద్, డాక్టర్ రమేష్, ఉపేందర్, కామేశ్వరరావు పాల్గొన్నారు.




## రెక్కీ నిర్వహిస్తూ.. దొంగతనాలు చేస్తూ.. చిక్కిన నిందితులు

కోదాడ : తాళం వేసి ఉన్న ఇళ్లే టార్గెట్ గా చేసుకుని వివిధ ప్రాంతాల్లో దొంగతనాలు చేస్తున్న అంతరాష్ట్ర దొంగలను పోలీసులు పట్టుకున్నారు. శనివారం కోదాడ డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మేళ్లచెరువులో మండలం రామాపురం బొమ్మల సెంటర్ వద్ద మేళ్లచెరువు ఎస్ఐ సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న అనుమానాస్పద స్థితిలో ఉన్న ఇద్దరు నేరస్తులు చిక్కారు. చోరీ చేసిన బంగారాన్ని ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ కృష్ణా జిల్లా జగ్గయ్యపేటలో విక్రయించేందుకు వెళుతుండగా పోలీసులకు చిక్కారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలంలోని సర్వారం గ్రామానికి చెందిన తుమ్మడపల్లి సైదులు ప్రస్తుతం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోని చెన్నారం లో ఉంటున్నాడు. సైదులు గతంలో పలు నేరాల్లో శిక్ష అనుభవించి జైలు నుంచి విడుదల అయ్యాడు. ఇటీవల అతనికి ఏపీలోని పల్నాడు జిల్లా గురజాలకు చెందిన పిన్నెబోయిన నాగేశ్వరరావు జాన్ పహాడ్ లో పరిచయమయ్యాడు. వీరిద్దరూ దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నారు.

వీరికి సైదులు భార్య దుర్గ, బంధువైన కృష్ణా జిల్లా కంచికచర్ల కు చెందిన నల్లూరి నరసింహారావు తోడయ్యారు. వీరంతా పగటి వేళలో పట్టణాలు, గ్రామాల్లో వీధుల్లో బైక్ పై తిరుగుతూ తాళాలు వేసిన ఇళ్లను గుర్తించి తాళాలు పగలగొట్టి ఇళ్లలోని సొమ్మునంతా చోరీ చేస్తారు. పలు ట్రాక్టర్ ఇంజిన్లు, ట్రక్కులు, మోటార్ సైకిళ్లను కూడా వీరి చోరీలకు గురయ్యాయి. వీరి నుంచి 8 తులాల బంగారం, 15 తులాల వెండి, రూ.6.53 లక్షల విలువైన నాలుగు బైక్ లు, నాలుగు ట్రాక్టర్ ట్రక్కులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న కోదాడ డీఎస్పీ ఎం.శ్రీధర్ రెడ్డి, రూరల్ సీఐ రజితా రెడ్డి, మేళ్లచెరువు పీ పరమేష్, హెడ్ కానిస్టేబుళ్లు జూకూరి నరహరి, కత్తుల రాంబాబు, జూకూరి నాగేశ్వరరావు, పీసీలు దిలీప్ కుమార్, మాదాసు రామారావు, ఏ రామ్ కుమార్, ఎం.వెంకటేశ్వర్లు, పీ రామకృష్ణాచారి, హోంగార్డు నరసింహారావు ను సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ అభినందించారు.



## ఆర్డీవో ను కలిసిన ఆర్టీవో

భద్రాచలం, అక్టోబర్ 26 (వాయిస్ టు డే ) భద్రాచలం రవాణా శాఖ అధికారి గా నూతనం గా బాధ్యతలు చేపట్టిన సంగం. వెంకట పుల్లయ్య శనివారం భద్రాచలం రెవెన్యూ అధికారి దామోదర్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. భద్రాద్రి జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆద్వర్యం లో ఆర్డీవో దామోదర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి . భద్రయ్య, డిగ్రీ కళాశాల అధ్యాపకులు వేముల కామేశ్వరరావు పాల్గొన్నారు.



## యాదాద్రిశున్ని దర్శించుకున్న కార్మిక కర్మాగార వైద్య బీమా సేవ శాఖ (ఏ పి) మంత్రి వాసం శెట్టి సుభాష్

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకున్న కార్మిక కర్మాగార వైద్య బీమా సేవ శాఖ ఏ పి మంత్రి వాసం శెట్టి సుభాష్. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదపండితులు వేదమంత్రాలతో వారిని ఆశీర్వదించారు.అనంతరం ఆలయ ఈఓ భాస్కరరావు స్వామివారి అభిషేక లడ్డూ ప్రసాదం అందజేశారు.

## యాదాద్రి లక్ష్మీ నృసింహ స్వామి ధర్శింకున్న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్కమ్ టెక్స్ డిపార్ట్మెంట్ డీజీ ఆనంద్ రాజేశ్వరి బైవరి

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని ఇన్కమ్ టెక్స్ డిపార్ట్మెంట్ డీజీ ఆనంద్ రాజేశ్వరి బైవరి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్చకులు వేదపండితులు వేదమంత్రాలతో వారిని ఆశీర్వదించారు.అనంతరం ఆలయ ఈఓ భాస్కరరావు స్వామివారి అభిషేక లడ్డూ ప్రసాదం అందజేశారు.

